# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శుక్రవారం, 03 మే, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## సీఎంను కలిసిన ఇంద్రకరణ్‌రెడ్డి.. మర్యాదపూర్వక భేటీ

**హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ మాజీ మంత్రి ఎ.ఇంద్రకరణ్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. గురువారం జూబ్లీహిల్స్‌లోని సీఎం క్యాంపు కార్యాలయంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, ఏఐసీసీ కార్యదర్శులు విష్ణునాథ్, రోహిత్‌చౌదరి, మన్సూర్‌అలీఖాన్, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక మండలి వైస్‌చైర్మన్ జి. చిన్నారెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులతో కలిసి రేవంత్‌రెడ్డితో ఆయన మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.



# ఢిల్లీ సుల్తానులను ఎదిరిస్తాం

## అక్రమ కేసులకు భయపడబోం.. బీజేపీ ఆటలిక సాగవు

### ఆసిఫాబాద్ 'జన జాతర' సభ, సిద్దిపేట, కుత్బుల్లాపూర్ రోడ్ షోలలో సీఎం రేవంత్‌రెడ్డి

- దేశంలో రిజర్వేషన్లు ఎత్తివేసేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్రలు
- అందుకే 400 సీట్లు.. 15 రాష్ట్రాల్లో అధికారం కోసం యత్నాలు
- పదేళ్లలో తెలంగాణకు బీజేపీ ఇచ్చింది గాడిద గుడ్డు
- పంద్రాగస్టులోపు రుణమాఫీ.. రాజీనామా లేఖ రాసిపెట్టుకో హరీశ్!..
- 45 ఏళ్లుగా సిద్దిపేటలో పాపాల భైరవుల్లా మామ, అల్లుళ్ల పాలన..




**మంచిర్యాల/ సిద్దిపేట/ కుత్బుల్లాపూర్:** దేశంలో రిజర్వేషన్లను ఎత్తివేసేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ కలసి కుట్ర చేస్తున్నాయని టీపీసీసీ చీఫ్, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మరోసారి ఆరోపించారు. తాను పది రోజులుగా ఈ విషయంపై మాట్లాడుతున్నందుకు ఢిల్లీ పోలీసులతో కేసు పెట్టించారని మండిపడ్డారు. ఇలాంటి అక్రమ కేసులకు తాను భయపడ బోనన్నారు. ఢిల్లీ సుల్తానులను సైతం ఎదిరించే శక్తి తనకు ఉందని, ఇకపై బీజేపీ ఆటలు సాగబోవని వ్యాఖ్యానించారు. తెలంగాణను అభివృద్ధి చేయకుండా ప్రధాని మోదీ గాడిద గుడ్డు ఇచ్చారని విమర్శించారు. గురువారం కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 'జనజాతర సభ', సిద్దిపేటలో రోడ్ షో, కార్నర్ మీటింగ్, మల్కాజిగిరి లోక్‌సభ స్థానం పరిధిలోని కుత్బుల్లాపూర్‌లో రోడ్ షోలలో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. వివరాలు ఆయన మాటల్లోనే.. "తెల్లదొరల కాలం 1881 నుంచీ ప్రతీ పదేళ్లకో సారి దేశ జనాభాను లెక్కించారు. 2021 వరకు కొనసాగింది. కానీ బీజేపీ జనాభా లెక్కలను పక్కనపెట్టింది. రాహుల్ గాంధీ బలహీన వర్గాలకు రిజ ర్వేషన్లు పెంచుతామని చెబుతోంటే.. రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర చేస్తోంది. అందుకే ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా జనాభా గణన చేపట్టలేదు. లోక్‌సభ ఎన్నికల్లో 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు తొలగించాలని చూస్తున్నారు. ఆ మార్పును దేశంలోని 15 రాష్ట్రాలు ఆమోదించాల్సి వస్తుంది. అందుకే ఎక్కువ రాష్ట్రాల్లో అధికారం కోసం ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే 8 రాష్ట్రాల్లో ప్రభుత్వాలను పడగొట్టారు. బీజేపీకి ఓటు వేస్తే, అది రిజర్వేషన్లపై పోటు పొడవబోతోంది.

**తిరగబడి కొట్లాడుతా..:** బీజేపీ, ఆర్ఎస్ఎస్ కలసి రిజర్వేషన్ల రద్దుకు కుట్ర చేస్తున్న విషయంపై పది రోజులుగా నేను మాట్లాడుతుంటే.. ఢిల్లీ పోలీసులతో నాపై కేసు పెట్టించారు. నాపై గత పదేళ్లలో 200 కేసులు పెట్టారు. చంచల్‌గూడ జైలుకు పంపారు. అలాంటి అక్రమ కేసులకు భయపడబోం. ఢిల్లీ సుల్తానులను సైతం ఎదిరించే శక్తి మాకు ఉంది. ఇకపై బీజేపీ ఆటలు సాగవు. తిరగబడి కొట్లాడుతా. తెలంగాణకు మోదీ ఏం ఇచ్చారు? బీజేపీ ఏం తెచ్చింది? 'గాడిద గుడ్డు' ఇచ్చింది. బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ఐటీఐఆర్ కారిడార్, ఐఐటీ, పాలమూరు ప్రాజెక్టుకు జాతీయహోదా కావాలని కేంద్రాన్ని కోరితే గాడిద గుడ్డు ఇచ్చింది. 2014 ఎన్నికల సమయంలో ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోదీ.. ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేశారు. రైతుల ఆదాయం రెండింతలు చేస్తానని చెప్పి.. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలు చేశారు. 700 మంది రైతులను పొట్టన పెట్టుకున్నారు. గత డిసెంబర్‌లో కేసీఆర్‌కు రాష్ట్ర ప్రజలు బాయ్ బాయ్ చెప్పారు. మేలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో మోదీకి బాయ్ బాయ్ చెప్పాలి.

**ఆదిలాబాద్‌ను ఎవరూ పట్టించుకోలేదు**

గత పదేళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి ఆదిలా-బాద్‌ను పట్టించుకోలేదు. 1.5 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే ప్రాణహిత, కుమురంభీం - మిగతా 2వ పేజీలో



## ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించండి

### రాజేందర్‌కు ఎంపీ టికెట్ రావడానికి ప్రభాకర్‌రావే కారకుడు

### ఎస్ఐబీ మాజీ చీఫ్ ఇచ్చిన డబ్బు కరీంనగర్ మంత్రి ద్వారా ఢిల్లీకి ముట్టాయి


### దేశభద్రతకు సంబంధించి అంశం కాబట్టి అవసరమైతే ఎన్ఐఏకు అప్పగించాలి

### బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి సంజయ్

**హైదరాబాద్:** 'కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌కు ఎంపీ టికెట్ రావడానికి ప్రధాన కారకుడు ప్రభాకర్‌రావు.. రాజేందర్‌కు కాంగ్రెస్‌కు సంబంధం లేదు. ఆయన కార్యకర్త కానేకాదు..ఏనాడు ఉద్యమాల్లో పాల్గొనలేదు'అని బీజేపీ ప్రధానకార్యదర్శి, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ అన్నారు. గురువారం బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. పూర్తి వివరాలు ఆయన మాటల్లోనే....అసెంబ్లీ ఎన్నికల నుంచే రాజేందర్‌రావును ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రధాన నిందితుడు ప్రభాకర్‌రావు తెర ముందుకు తీసుకొచ్చారు. కోట్ల రూపాయలు రాజేందర్‌రావు ద్వారా అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులకు ఇప్పించారు. రాష్ట్ర వ్యవహారాలు చూసే కాంగ్రెస్ నేతలకు కూడా కోట్ల రూపాయలు ముట్టజెప్పించారు. కరీంనగర్ ఎంపీ టికెట్ వేరొకరు ఆశించినా, ఆయనకు సీఎంకు పూర్తి మద్దతు ఇచ్చినా, ఈ తతంగం నడపడం వల్లే ఆయనకు టికెట్ రాలేదు. ఇదంతా కేసీఆర్‌తో జిల్లా మంత్రి కుమ్మక్కై సాగించిన కుట్ర ఇది. అసలు కథ ఏంటంటే ప్రభాకర్‌రావు వియ్యంకుడు అశోక్‌రావు ద్వారానే - మిగతా 2వ పేజీలో

## ఏపీలో జగన్‌తోనే ముస్లిం రిజర్వేషన్లు

- చంద్రబాబు గెలిస్తే మోదీ చేతిలో కీలుబొమ్మ..: అసదుద్దీన్ ఒవైసీ
- పవన్ నటుడు..
- మోదీ మహానటుడు
- దమ్మున్న నాయకుడు జగన్‌ను మరోసారి గెలిపించి సీఎం చేయాలి



**హైదరాబాద్:** ఆంధ్రప్రదేశ్‌లో మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గెలిస్తేనే ముస్లిం రిజర్వేషన్ల అమలు కొనసాగుతుందని ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తేల్చి చెప్పారు. జగన్ రిజర్వేషన్లకే కాదు.. రాజ్యాంగ పరిరక్షణ కోసం కూడా పాటుపడుతారన్న నమ్మకం తనకుందని చెప్పారు. బుధవారం రాత్రి హైదరాబాద్ పాతబస్తీలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడారు. "ప్రధాని మోదీ మాట వినను.. ముస్లిం రిజర్వేషన్లు అమలు చేస్తానని నిలబడి చెప్పే దమ్ము టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు ఉందా? ఏపీలో చంద్రబాబు గెలిస్తే ప్రధాని మోదీకి కీలుబొమ్మగా మారుతారు" అని స్పష్టం చేశారు. బీజేపీతో చేతులు కలిపిన చంద్రబాబుకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. బాబు కూటమిలోని పవన్ కల్యాణ్ ఒక నటుడని, మోదీ మహా నటుడని అసదుద్దీన్ ఎద్దేవా చేశారు. మోదీ సినీ ప్రపంచంలో ఉండి ఉంటే సినిమా రంగాన్ని కూడా భ్రష్టు పట్టించేవారని విమర్శించారు.

## కాంగ్రెస్ 'సోషల్' టీంలో ఐదుగురు అరెస్ట్

### అమిత్ షా ప్రసంగం డీప్ ఫేక్ కేసులో తొలుత అదుపులోకి..

- సాయంత్రానికి అరెస్టు చూపిన హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు
- ఢిల్లీలో నమోదైన కేసులో నిందితుల అరెస్టు కోసం వచ్చిన అక్కడి పోలీసులు
- అప్పటికే ఐదుగురిని సీసీఎస్ అదుపులోకి తీసుకోవడంతో స్టేషన్ వద్దే నిరీక్షణ
- తాము అరెస్టు చేయకుండా చూసేందుకే వారిని ముందే అదుపులోకి తీసుకున్నారని అనుమానం
- ఎట్టకేలకు అరెస్టు చూపడంతో తిరుగుముఖం..
- పీటీ వారెంట్‌పై తరలించే చాన్స్



ఉదయమే కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా టీం ఇన్‌చార్జి సతీశ్‌తో పాటు యాక్టివిస్టులు నవీన్, తస్లిమా, గీత, వంశీలను అదుపులోకి తీసుకున్నారు. వారిని బషీర్‌బాగ్‌లోని పాత కమిషనరేట్‌లో ఉన్న సైబర్ క్రైమ్ ఠాణాకు తరలించారు. సాయంత్రానికి వారి అరెస్టును ప్రకటించారు. అయితే ఈ కేసులో ఢిల్లీ పోలీసులు హైదరాబాద్ రావడంతో రోజంతా కాస్త హైడ్రామా నడిచింది.

**హైదరాబాద్:** కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రసంగం వీడియో డీప్ ఫేక్ కేసులో నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐదుగురు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులను హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు గురువారం అరెస్టు చేశారు. గురువారం

**రోజంతా హైడ్రామా.. ఢిల్లీ పోలీసుల నిరీక్షణ..**

అమిత్ షా ప్రసంగం వీడియో డీప్ ఫేక్ కేసులో ఇవే ఆరోపణలకు సంబంధించి ఢిల్లీలో మరో కేసు నమోదు కావడంతో రాష్ట్రానికి చెందిన ఆ ఐదుగురు నిందితులను అరెస్టు చేసేందుకు ఢిల్లీ పోలీసులు గురువారం హైదరాబాద్ వచ్చారు. అయితే అప్పటికే సీసీఎస్ పోలీసులు నిందితులను అదుపులోకి - మిగతా 2వ పేజీలో



## బీజేపీ కనుసన్నల్లో ఎన్నికల కమిషన్

### మోదీ, అమిత్ షా విద్వేష ప్రసంగాలపై చర్యలు తీసుకునే ధైర్యం లేదు: కేటీఆర్

**హైదరాబాద్:** కేంద్ర ప్రభుత్వం స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలను కూడా గుప్పిట పెట్టుకుని ఆడిస్తోందని.. ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలతో పాటు ఎన్నికల కమిషన్ కూడా బీజేపీ కనుసన్నల్లో పనిచేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ఆరోపించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై 48 గంటల నిషేధంతో ఎన్నికల కమిషన్ వైఖరి బయటపడిందని విమర్శించారు. గురువారం బీఆర్ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే.. "జాతులు, మతాల ఆధారంగా స్వయంగా ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వైషమ్యాలు రెచ్చగొడుతూ విద్వేషపూరిత ప్రసంగాలు చేస్తున్నారు. ప్రత్యర్థి పార్టీలను తిడుతూ అధికారిక సోషల్ మీడియా ఖాతాల ద్వారా బీజేపీ విషం చిమ్ముతోంది. బీజేపీ కాకుండా ఇతరులు అధికారంలోకి వస్తే.. సంపదను ఎక్కువ పిల్లలున్న ముస్లింలకు దోచిపెడతారంటూ వారు వ్యాఖ్యలు చేస్తున్నా ఈసీ నుంచి ఉలుకూపలుకూ లేదు. ఆ వ్యాఖ్యలపై 20వేల మందికిపైగా పౌరులు ఈసీకి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకునే ధైర్యం లేక.. మోదీకి బదులుగా బీజేపీ అధ్యక్షుడు నడ్డాకు నోటీసులు ఇచ్చింది. ఎన్నికల్లో దేవుడు, మతాన్ని ప్రస్తావించడం నేరమని - 2వ పేజీలో

## ట్రిపుల్‌ఆర్ పేరిట బిల్డర్ల నుంచి వసూళ్లు


### ట్రిపుల్‌ఆర్ అంటే రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి, రియల్‌ఎస్టేట్ ట్యాక్స్: బీజేఎల్పీనేత మహేశ్వర్‌రెడ్డి



**హైదరాబాద్:** రాష్ట్రంలో ట్రిపుల్‌ఆర్ ట్యాక్స్ పేరుతో రేవంత్‌రెడ్డి సర్కారు బిల్డర్ల నుంచి వసూళ్లపర్వం మొదలుపెట్టిందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. ట్రిపుల్‌ఆర్ అంటే రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి. రియల్‌ఎస్టేట్ ట్యాక్స్ అని వివరించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడున్నర నెలల తర్వాత హైదరాబాద్ పరిసరాల్లో భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం - మిగతా 2వ పేజీలో

## ఓటుకు కోట్లు కేసులో రేవంత్‌కు జూలై 14 డెడ్‌లైన్

### నిజామాబాద్ ఎంపీ అర్వింద్



**మల్లాపూర్ (జగిత్యాల):** ఓటుకు కోట్లు కేసులో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమని, జూలై 14 ఆయనకు డెడ్‌లైన్ అని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలకేంద్రంలో కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతూ...రేవంత్‌రెడ్డిని ఓటుకు నోటు కేసు వెంటాడుతోందన్నారు. ఆ కేసులో రేవంత్ ఎప్పుడు జైలుకు వెళ్తారా అని ఆయన మంత్రివర్గ సహచ రులు, కాంగ్రెస్ నాయకులు ఎదురుచూస్తున్నారని తెలి పారు. కేసీఆర్ పదేళ్లలో ప్రజలకు కొన్నైనా పథకాలు అం దించారని, రేవంత్ సర్కార్ పూర్తిగా అబద్ధాలతోనే ప్రజలను మోసం చేసి అధికారం చెలాయిస్తోందని ఆరోపించారు.

## నేటి నుంచి మళ్లీ కేసీఆర్ ప్రచారం..



- రాత్రి 8 తర్వాత రామగుండంలో రోడ్ షో
- రేపు మంచిర్యాలలో, ఆదివారం జగిత్యాలలో..
- 10న సిద్దిపేట సభతో బస్సు యాత్ర ముగింపు
- 10 నుంచి 12 స్థానాల్లో గెలిచే చాన్స్ ఉందని వెల్లడి

2 లో

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
హైదరాబాద్
శుక్రవారం, 03 మే, 2024

# ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించండి

మొదటిపేజీ తరువాయి

పార్లమెంట్ ఎన్నికల్లో ఆర్థిక లావాదేవీలు నడిపిస్తున్నారు. అమెరికాలోని అశోక్‌రావు కూతురు ఇంట్లోనే ప్రభాకర్‌రావు ఉంటున్నాడు. అమెరికా, దుబాయ్ వెళ్లొస్తున్నాడు. మరో 10 ఏళ్లపాటు వీసా ఉంది. ప్రభాకర్‌రావు ఇండియాకు తిరిగొచ్చేలా చర్యలెందుకు తీసుకోవడం లేదు. అమెరికా నుంచి తిరిగి రావొద్దనే బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు కోరుకుంటున్నారు. ప్రభాకర్‌రావు వస్తే సిరిసిల్లలో కేటీఆర్ కనుసన్నల్లో జరిగిన ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారమంతా వెలుగులోకి వస్తుంది.

**కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటై నన్ను ఓడించే కుట్ర:** కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు అయ్యి ఫోన్‌ట్యాపింగ్ కేసును నీరుగార్చడంతోపాటు..ఈ రెండు పార్టీలు ఒక్కటై కరీంనగర్‌లో నన్ను ఓడించేందుకు కుట్ర చేస్తున్నాయి. దేశ భద్రతకు సంబంధించిన అంశం కాబట్టి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈ కేసును సమగ్ర విచారణ నిమిత్తం సీబీఐకి, అవసరమైతే ఎన్ఐఏకు కూడా అప్పగించాలి. గతంలో డ్రగ్స్, మియాపూర్ భూములు, టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు మాదిరిగానే ఫోన్ ట్యాపింగ్ కేసును మూసివేసే కుట్ర జరుగుతోంది. ఫోన్ ట్యాపింగ్ తతంగమంతా సిరిసిల్ల కేంద్రంగా జరిగింది. ఇవన్నీ బయటకు రావడంతో కేసీఆర్ కుటుంబం కరీంనగర్‌లోని ఓ మంత్రితో చీకటి ఒప్పందం కుదుర్చుకుంది. వారిచ్చే సలహా, సూచనలకు అనుగుణంగా సదరు మంత్రి పని చేస్తున్నరు. ఒక అధికారి నా వద్దకు వచ్చి నాతోపాటు మా కుటుంబ సభ్యుల, సిబ్బంది ఫోన్లు ట్యాపింగ్ చేశారని చెప్పారు. నేను వాడే సిమ్ కార్డును డూప్ సిమ్ తీసుకొని నా ఫోన్లన్నీ ట్యాప్ చేశారు. మా ఇంటి వద్దనున్న పెట్రోల్ బంక్ సమీపంలో, టెంపుల్ సమీపంలో వాహనాలను ఉంచి ఫోన్ ట్యాప్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల ముందు నుంచే రాధాకిషన్‌రావు, ప్రభాకర్‌రావు కరీంనగర్‌లో మకాం వేసి మా ఫోన్లు ట్యాప్ చేశారు రాధాకిషన్‌రావు ప్రతిమ హోటల్‌లోని 314 రూంలో ఉంటూ (బిల్లులు చెల్లించకుండా) నా ఫోన్ ట్యాప్ చేశారు. నాతోపాటు పెద్దపల్లి, రామగుండం కాంగ్రెస్ అభ్యర్థుల ఫోన్లు ట్యాప్ చేయడంతో వాళ్ల పైసలు పట్టుకున్నారు.

**ఇప్పటికీ ఫోన్ ట్యాపింగ్ అనుమానాలు:** ఇప్పటికీ ఫోన్‌ట్యాపింగ్ జరుగుతోందనే అనుమానాలున్నాయి. అందుకే ఫేస్ టైమ్, సిగ్నల్ యాప్‌ల ద్వారా మాట్లాడుకునే దుస్థితి వచ్చింది. సీబీఐ విచారణకు అంగీకరిస్తే, నాదగ్గరున్న సమాచారమంతా అప్పగిస్తా. కరీంనగర్‌తో పాటు ఇతర లోక్‌సభ నియోజవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు కేసీఅర్ డబ్బులు పంపినట్టు అనుమానం కలుగుతోంది'అని సంజయ్ అన్నారు. అనంతరం పార్టీకార్యాలయంలో సినీనటి శైలజ, టీవీ యాక్టర్లు టి.జ్యోతి, డి.రమేష్ బాబు, మరికొందరు టీవీ సినీనటులు సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు.

# బీజేపీ కనుసన్నల్లో ఎన్నికల కమిషన్

మొదటిపేజీ తరువాయి

తెలిసీ.. అమిత్ షా, పలువురు బీజేపీ నేతలు శ్రీరాముడి ఫొటో పట్టుకుని ఓట్లు అడుగుతున్నారు. అయినా వారికి నోటీసులు, చర్యలు లేవు. వ్యక్తిత్వ హననాలు, వ్యక్తిగత దూషణలు ఈసీకి కనిపించడం లేదు. కేసీఆర్‌పై రాకెట్ వేగంతో చర్యలు తీసుకున్న ఎన్నికల కమిషన్ నిజంగా స్వతంత్ర సంస్థ అయితే.. మోదీ, రేవంత్‌లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా ఈసీ వైఖరి ఉంది. ఒక పార్టీ, కొందరు నాయకులు ఆధీనంలో ఉన్నట్టు కనిపిస్తోంది.

### ఆ మాటలేమైనా ప్రవచనాలా?

'నిరోధ్‌లు, పాపడాలు అమ్ముకోండి..'అంటూ కాంగ్రెస్ నేత చేసిన వ్యాఖ్యలను తప్పుపడుతూ కేసీఆర్ ఒక్క మాట మాట్లాడితే.. 48 గంటల పాటు మాట్లాడకుండా గొంతు నొక్కారు. బీఆర్ఎస్ నుంచి సీఎం రేవంత్‌పై ఎనిమిది ఫిర్యాదులు.. మంత్రులు ఉత్తమ్, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ తదితరుల వ్యాఖ్యలపై 27 ఫిర్యాదులు చేసినా ఈసీ స్పందించలేదు. ఏప్రిల్ 10న తుక్కుగూడ సభలో రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈసీకి ప్రవచనాలు, సుభాషితాలు, సూక్తుల్లా కనిపించాయా? రేవంత్ మాటలను ఉటంకించడానికి సంస్కారం అడ్డువస్తోంది. అలాంటి వ్యాఖ్యలపై ఈసీ చర్యలేవి?

**కూడబలుక్కుని నిషేధం పెట్టారు:** కేసీఆర్ బస్సుయాత్రతో కాంగ్రెస్, బీజేపీలకు దడ పుట్టింది. ప్రజలు కేసీఆర్‌కు బ్రహ్మరథం పడుతున్నారనే వార్తలు, నిఘా సంస్థల నివేదికలు వారికి కంటగింపుగా మారాయి. బీఆర్ఎస్‌కు 8 నుంచి 12 సీట్లు వస్తాయని సర్వేలు చెప్తుండటం, జన స్పందన చూసి కాంగ్రెస్, బీజేపీ నేతలకు నిద్ర పట్టడం లేదు. దీంతో బడే భాయ్ మోదీ, చోటే భాయ్ రేవంత్ కూడబలుక్కుని కేసీఆర్ ప్రజల వద్దకు వెళ్లకుండా నిషేధం పెట్టారు. ఈ అప్రజాస్వామిక ప్రయత్నాలకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలి. స్వేచ్ఛాయుత వాతావరణంలో, పారదర్శకంగా వ్యవహరించాల్సిన ఎన్నికల కమిషన్.. కేసీఆర్ ప్రచారాన్ని నిషేధించింది. కొందరిని మాత్రం ప్రజలు, ప్రత్యర్థుల మీదకు అచ్చోసిన ఆంబోతుల్లా వదిలేసింది.

### రేవంత్‌పై క్రిమినల్ కేసు పెట్టాలి

హాస్టళ్ల మూసివేతపై ఉస్మానియా యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ గతేడాది ఇచ్చిన సర్క్యులర్, స్టాంప్‌ను ఫోర్జరీ చేసి 'ఎక్స్'ఖాతాలో పోస్ట్ చేసిన సీఎం రేవంత్‌రెడ్డిపై క్రిమినల్ కేసు పెట్టాలి. ఉస్మానియా వర్సిటీ చీఫ్ వార్డెన్ ఇచ్చిన సర్క్యులర్‌ను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. దాంతో ఓయూ చీఫ్ వార్డెన్‌కు రిజిస్ట్రార్, సదరన్ డిస్కం నుంచి నోటీసులు ఇప్పించారు. అంతటితో ఆగకుండా గత ఏడాది చీఫ్ వార్డెన్ ఇచ్చిన సర్క్యులర్‌ను రేవంత్ పోస్ట్ చేసి ప్రజలను తప్పుదోవ పట్టించారు. రేవంత్ ఫోర్జరీ డాక్యుమెంట్‌ను 'ఎక్స్'లో పోస్ట్ చేసిన బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిషాంక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. క్రిషాంక్ పెట్టిన సర్క్యులర్ తప్పు అని ఓయూ అధికారులు నిరూపిస్తే.. చంచల్‌గూడ జైలుకు వెళ్లేందుకు నేను సిద్ధం. రేవంత్‌పై ఓయూ విద్యార్థులు చేసిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేయాలి. ఈసీ నిజంగా స్వతంత్ర సంస్థ అయితే రేవంత్‌పై చర్యలు తీసుకోవాలి"అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# ట్రిపుల్‌ఆర్ పేరిట బిల్డర్ల నుంచి వసూళ్లు

మొదటిపేజీ తరువాయి

వెనుక ఉన్న మతలబు ఏమిటని ప్రశ్నించారు. సడన్‌గా సెటిల్‌మెంట్లు చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌ను సెటిల్‌మెంట్ బ్రాండ్‌గా మార్చారని తీవ్ర ఆరోపణలు చేశారు. ట్యాక్స్ లో భాగంగా గంట గంటకు ప్రభుత్వ ఉత్తర్వులు (జీఓలు) మార్చారన్నారు. కొత్తగా రేవంత్ సర్కార్ సెటిల్‌మెంట్లు చేసుకొని 120 ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చిందని చెప్పారు. గతంలో మంత్రి కేటీఆర్ ఫ్లోర్ లెక్కన డబ్బులు తీసుకుంటే.. రేవంత్ మాత్రం నగదు కావాలని అడుగుతున్నాడంట అని ఆరోపించారు. వసూలు చేసిన దాంట్లో నాలుగోవంతు మాత్రమే ఢిల్లీకి పంపి, మూడొంతులు రేవంత్ పెట్టుకుంటున్నారని, ఎన్నికల ఖర్చు కోసమే డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ఇప్పుడు చదరపు అడుగు నిర్మాణానికి రూ. 68 ట్రిపుల్ ఆర్ ట్యాక్స్ తీసుకుంటుంది నిజం కాదా? అని నిలదీశారు. ఇప్పటి దాకా ఈ ట్యాక్స్ పేరిట రూ. 6వేల కోట్లు వసూలు చేశారని మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. మరో మూడురోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ మరో అవినీతిని బయటపెడతానని చెప్పారు.






# ఢిల్లీ సుల్తాన్లను ఎదిరిస్తాం

మొదటిపేజీ తరువాయి

ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారు. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించలేదు. సోయం బాపురావును ఎంపీగా గెలిపిస్తే.. ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదు. కాంగ్రెస్‌ది పేదల ప్రభుత్వం. ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఐదింటిని ఇప్పటికే అమలు చేశాం. పదేళ్ల పాటు తెలంగాణను దోచుకున్న కేసీఆర్ పాలనను ప్రజలు బండకేసి కొట్టి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించారు. గతంలో కేసీఆర్ పేద ప్రజలకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తానని చెప్పి వ్యాపారం చేశారు. పదేళ్లపాటు రాష్ట్రాన్ని దోచుకుని దివాళా తీయించిన కేసీఆర్ కుటుంబానికి చర్లపల్లి జైలులో డబుల్ బెడ్రూం ఇంటిని సిద్ధం చేస్తున్నాం" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదిలాబాద్, మెదక్, మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థులు ఆత్రం సుగుణ, నీలం మధు, సునీతా మహేందర్‌రెడ్డిలను లక్ష ఓట్లకుపైగా మెజార్టీతో గెలిపించాల ని కోరారు. ఆసిఫాబాద్ సభలో మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలాచారి, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్.. సిద్దిపేట కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, పీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం.. కుత్బుల్లాపూర్ రోడ్ షోలో మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### మామా అల్లుళ్ల నుంచి సిద్దిపేటకు విముక్తి

"మెదక్‌లో దొరల గడీలను బద్దలుకొడతాం. మామ కేసీఆర్, అల్లుడు హరీశ్‌రావు సిద్దిపేటను 45 ఏళ్లుగా పాపాల భైరవుల్లా పట్టిపీడిస్తున్నారు. వారి నుంచి సిద్దిపేటకు విముక్తి కల్పించేందుకే వచ్చా. హరీశ్‌రావు రాజీనామా లేఖ రాసిపెట్టుకో.. ఆగస్టు 15లోగా పక్కాగా రుణమాఫీ చేస్తాం.. సిద్దిపేటకు కొత్త ఎమ్మెల్యేను తెస్తా. ఇక్కడ లక్ష మంది రైతులతో సభ ఏర్పాటు చేస్తా. ఆగస్టు 15న సిద్దిపేటకు స్వాతంత్ర్యం రాబోతోంది. ఈసారి ఆరునూరైనా మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలి. రాష్ట్రాన్ని పదేళ్లు దోచుకుని అక్రమంగా ఫాంహౌస్‌లు కట్టుకున్నోళ్లు కావాలా? మంచి చేసేవాళ్లు కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలి. ఈసారి కాంగ్రెస్ గెలవకపోతే ఉమ్మడి మెదక్ జిల్లాలో శాశ్వత బానిసత్వం వస్తుంది. ఇక్కడ పోటీ చేయకుండా పోలీసులతో కేసులు పెట్టించే పరిస్థితి వస్తుంది. కలెక్టర్‌గా వెంకట్రామిరెడ్డి వందల ఎకరాలు కొల్లగొట్టారు. నిజాం వద్ద ఖాసీం రిజ్వీ ఎలాగో, కేసీఆర్ హయాంలో వెంకట్రామిరెడ్డి అలాగే. కరీంనగర్‌కు చెందిన వెంకట్రామిరెడ్డిని మెదక్ అభ్యర్థిగా నిలబెట్టారు."

# కాంగ్రెస్ 'సోషల్'టీంలో ఐదుగురు అరెస్ట్

మొదటిపేజీ తరువాయి

తీసుకోవడంతో ఢిల్లీ పోలీసులు సైబర్ క్రైం ఠాణా వద్దకు చేరుకున్నారు. కానీ ఠాణా లోపలకు మీడియా సహా ఎవరినీ సైబర్ క్రైం పోలీసులు అనుమతిం చలేదు. దీంతో కాంగ్రెస్ సోషల్ మీడియా టీంను తాము అరెస్టు చేయకుండా అడ్డుకోవడానికే సైబర్ క్రైం పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారని స్పెషల్ సెల్ అధికారులు భావించారు. నిందితు లను ప్రశ్నించాక నోటీసులు ఇచ్చి పంపిస్తారనే ఉద్దేశంతో సాయంత్రం వరకు బషీర్‌బాగ్ ప్రాంతంలోనే కాపు కాశారు. అయితే సీసీఎస్ పోలీసులు ఐదుగురి అరెస్టును సాయంత్రం ప్రకటించడంతో స్పెషల్ సెల్ పోలీసులు ఆ ప్రాంతం విడిచి వెళ్లారు. నిందితులకు కోర్టు జ్యుడీషియల్ రిమాండ్ విధిస్తే ప్రిజనర్స్ ట్రాన్సిట్ (పీటీ) వారెంట్‌పై ఢిల్లీ తరలించాలని స్పెషల్ సెల్ అధికారులు భావిస్తున్నట్లు సమాచారం.

### ఇదీ కేసు..

గత నెల 25న సిద్దిపేటలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను రద్దు చేస్తానని మాట్లాడినట్లు ఓ డీప్‌ఫేక్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన దాదాపు అన్ని హ్యాండిల్స్ దీన్ని పోస్టు చేయడమో లేదా షేర్ చేయడమో చేశాయి. దీంతో ఈ వీడియోపై బీజేపీ తెలంగాణ జనరల్ సెక్రటరీ జి.ప్రేమేందర్‌రెడ్డి గత నెల 27న హైదరాబాద్ సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీని ఆధారంగా అధికారులు ఐపీసీతోపాటు ఐటీ చట్టంలోని సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అందులో టీపీసీసీ 'ఎక్స్'ఖాతాను నిందితుల జాబితాలో చూపారు. అయితే ఈ కేసు దర్యాప్తులో ఉండగానే కేంద్రం అధీనంలోని ఇండియన్ సైబర్‌క్రైం కోఆర్డినేషన్ సెంటర్ (ఐ4సీ) ఇచ్చిన ఫిర్యాదుతో ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు గత నెల 28న కేసు నమోదు చేశారు. దీని దర్యాప్తులో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సహా అనేక మందికి నోటీసులు జారీ చేశారు. ఉత్తరాదిలోని అనేక రాష్ట్రాల్లో కొందరు కాంగ్రెస్ నేతల వ్యక్తిగత సహాయకులు, పార్టీ సోషల్ మీడియా టీం సభ్యులను అరెస్టు చేశారు. ఇందులో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియా సభ్యులను అరెస్టు చేసేందుకు ఓ ప్రత్యేక బృందం గురువారం తెల్లవారుజామున హైదరాబాద్ చేరుకుంది.

# నేటి నుంచి మళ్లీ కేసీఆర్ ప్రచారం

**హైదరాబాద్:** భారత్ రాష్ట్ర సమితి అధ్యక్షుడు కె.చంద్రశేఖర్‌రావు ఎన్నికల ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం విధించిన 48 గంటల నిషేధం శుక్రవారం రాత్రి 8 గంటలకు ముగియనుంది. ఆ తర్వాత వెంటనే బస్సుయాత్ర తిరిగి ప్రారంభించాలని కేసీఆర్ నిర్ణయించారు. గతంలో బీఆర్ఎస్ రూపొందించిన షెడ్యూల్ మేరకు శుక్రవారం రాత్రి రామగుండంలో రోడ్ షోకు కేసీఆర్ హాజరవుతారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బుధవారం రాత్రి 8 గంటలకు ప్రచారం నిలిపివేసిన కేసీఆర్ ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలోని తన నివాసానికి చేరుకున్న విషయం తెలిసిందే. కాగా ఎన్నికల ప్రచారాన్ని తిరిగి ప్రారంభించేందుకు గాను శుక్రవారం మధ్యాహ్నం బయలుదేరనున్న కేసీఆర్ రాత్రికి రామగుండం చేరుకుని రోడ్ షోలో పాల్గొంటారు. రాత్రికి అక్కడే బస చేసి శనివారం సాయంత్రం మంచిర్యాలలో, ఆదివారం జగిత్యాలలో జరిగే రోడ్ షోల్లో పాల్గొంటారు. ఈ నెల 10వ తేదీ వరకు గతంలో నిర్ణయించిన షెడ్యూలుకు అనుగుణంగానే కేసీఆర్ బస్సు యాత్ర కొనసాగుతుందని బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి. ఈ నెల 10న సిరిసిల్లలో రోడ్‌షో, సిద్దిపేటలో బహిరంగ సభతో కేసీఆర్ పార్లమెంటు ఎన్నికల ప్రచారం ముగుస్తుంది. గురువారం జమ్మికుంట, వీణవంకలో రోడ్ షోలు నిర్వహించాల్సి ఉండగా, ఈసీ ఆదేశాలతో నిలిపివేసిన విషయం తెలిసిందే.

**ప్రజా స్పందన ఎలా ఉంది?:** బుధవారం రాత్రి ఫామ్‌హౌస్‌కు చేరుకున్న కేసీఆర్ గురువారం పార్టీ అభ్యర్థులు, నేతలతో ఫోన్ ద్వారా మాట్లాడి పార్టీ ఎన్నికల ప్రచార సరళిని సమీక్షించారు. ఇప్పటివరకు బస్సుయాత్ర, రోడ్ షోలు జరిగిన ప్రాంతాల్లో ప్రజల నుంచి వస్తున్న స్పందనపై ఆరా తీశారు. రాబోయే వారం రోజుల పాటు చేయాల్సిన ప్రచారంపై దిశా నిర్దేశం చేశారు. ప్రచార లోపాలను సరిదిద్దుకుని పార్టీ యంత్రాంగంతో మరింత సమన్వయం చేసుకోవాలని సూచించారు. తాజా సర్వేల ప్రకారం బీఆర్ఎస్‌కు 10 నుంచి 12 సీట్లు వచ్చే అవకాశముందని వెల్లడించారు. పార్టీ కేడర్‌లో ఉత్సాహం నింపాలని, కాంగ్రెస్, బీజేపీ విధానాలతో జరిగే నష్టాన్ని మరింత లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

# బీజేపీ అగ్రనేతలతో ప్రచార దూకుడు!

**రాష్ట్రంలో వరుస పర్యటనలు..**
**సమావేశాలకు ప్రణాళిక**
**5న సిర్పూర్, నిజామాబాద్, మల్కాజిగిరి సభలలో పాల్గొననున్న అమిత్ షా**
**6వ తేదీన పెద్దపల్లి, భువనగిరి, నల్లగొండ సభలకు జేపీ నడ్డా..**
**8న వేములవాడ, వరంగల్..**
**10న ఎల్‌బీ స్టేడియంలో ప్రధాని మోదీ సభలు**
**మధ్యలో బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, కేంద్ర మంత్రుల పర్యటనలు కూడా..**



**హైదరాబాద్:** లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో ఎక్కువ సీట్లు గెలుచుకోవడమే లక్ష్యంగా.. బీజేపీ అధినాయకత్వం దూకుడు పెంచుతోంది. పోలింగ్ దగ్గరపడుతుండటంతో.. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పార్టీ జాతీయాధ్యక్షుడు నడ్డా వరుసగా సభలు, సమావేశాల్లో పాల్గొననున్నారు.

**ఒకే రోజున రెండు మూడు సభలతో..:** 1వ తేదీన హైదరాబాద్ ఎంపీ స్థానం పరిధిలో రోడ్ షో నిర్వహించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా.. మళ్లీ ఈ నెల 5న రాష్ట్రానికి వస్తున్నారు. ఒకేరోజు 3 బహిరంగ సభల్లో పాల్గొననున్నారు. ఆ రోజు ఉదయం 11:30 గంటలకు ఆదిలాబాద్ లోక్‌సభ సెగ్మెంట్‌లోని సిర్పూర్ కాగజ్‌నగర్‌లో, మధ్యాహ్నం 1.30 గంటలకు నిజామాబాద్‌లో, సాయంత్రం 4 గంటలకు మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో జరిగే బహిరంగ సభలలో పాల్గొని ప్రసంగిస్తారు. పార్టీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా.. ఈ నెల 6న ఉదయం 11 గంటలకు పెద్దపల్లిలో, మధ్యాహ్నం ఒంటి గంటకు భువనగిరిలో, మధ్యాహ్నం 3.30 గంటలకు నల్లగొండలో జరిగే సభల్లో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి గురువారం ఓ ప్రకటనలో ఈ వివరాలు వెల్లడించారు.

**మూడు నెలల్లో ఎనిమిది సార్లు మోదీ..:** ప్రధాని మోదీ ఈ నెల 8, 10వ తేదీల్లో రాష్ట్రానికి వస్తున్నారు. ఈ పర్యటనతో కలిపితే.. మూడు నెలల్లోనే ఎనిమిది సార్లు ఆయన రాష్ట్ర పర్యటన చేసినట్టు అవుతుంది. మోదీ ఇంతకుముందే.. ఫిబ్రవరి మొదటివారంలో రెండు సార్లు, మార్చిలో మూడుసార్లు, ఏప్రిల్ చివరిలో ఒకసారి రాష్ట్రానికి వచ్చారు. ఇక ఈ నెల 8న వేములవాడ, వరంగల్‌లలో నిర్వహించే బహిరంగ సభల్లో ప్రసంగిస్తారు. 10న హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల ఎంపీ స్థానాలను కవర్ చేసేలా హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించే భారీ సభలో పాల్గొంటారు. అదేరోజున నారాయణపేటలో ప్రచారసభలోనూ మోదీ పాల్గొననున్నారు. మరోవైపు మధ్యప్రదేశ్, గుజరాత్, ఇతర బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, కేంద్ర మంత్రులు కూడా రాష్ట్రంలో పర్యటించనున్నారు. అయితే వారికి సంబంధించిన షెడ్యూల్ ఇంకా ఖరారు కాలేదని బీజేపీ వర్గాలు చెప్తున్నాయి.

### పోలింగ్‌కు ముందు మరోసారి ఇంటింటి ప్రచారం

పార్టీ అగ్రనేతలు హాజరయ్యే సభలను మాత్రమే భారీగా నిర్వహించి.. మిగతా అంతా కూడా ఇంటింటి ప్రచారానికే ప్రాధాన్యత ఇవ్వాలని బీజేపీ జాతీయ, రాష్ట్ర నాయకత్వాలు నిర్ణయించాయి. అందులో భాగంగా ఇప్పటికే రెండు విడతల పాటు 'హర్‌ఘర్ బీజేపీ'కార్యక్రమాన్ని పూర్తి చేసిన బీజేపీ నేతలు.. పోలింగ్‌కు ముందు 9, 10, 11 తేదీల్లో తుది విడత ఇంటింటి ప్రచారం చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. బుధవారం రాత్రి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ముఖ్య నేతల భేటీలో.. పోలింగ్ తేదీ వరకు వీలైనన్ని ఎక్కువ సార్లు ఓటర్లను కలుసుకోవడంపై దృష్టి పెట్టాలని అమిత్ షా సూచించారు.

# కంటోన్మెంట్‌లో ఎగిరేది గులాబీజెండానే: తలసాని

## కంటోన్మెంట్‌లో నివేదితకు భారీ మెజార్టీ ఖాయమన్న తలసాని

## కాంగ్రెస్, బీజేపీలకు స్థానం లేదు



కంటోన్మెంట్, మే 2 )(వాయిస్ టుడే ప్రతీది) కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత గెలుపు ఖాయమని మాజీమంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. నివేదితకు 25 వేల నుంచి 35 వేల మెజార్టీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ తో దివంగత ఎమ్మెల్యే సాయన్న 35 ఏళ్లు అనుబంధం ఉందన్నారు. కంటోన్మెంట్ ప్రజలంతా సాయన్న కుటుంబసభ్యులేనన్నారు. సాయన్న బిడ్డగా నివేదితకు ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారని.. ప్రచారంలో అద్భుత స్పందన వస్తోందని తలసాని తెలిపారు. రాజకీయాలు నివేదితకు కొత్తకాదని, సాయన్న చివరిరోజుల్లో నివేదిత ఆయన వెంటే ఉన్నారని గుర్తుచేశారు. ఏడాదికాలంలో తండ్రిని, చెల్లిని కోల్పోయిన నివేదితకు ప్రజలంతా దీవెనలు అందించాలని తలసాని కోరారు. కేసీఆర్, కేటీఆర్ సహకారంతో కంటోన్మెంట్ లో సాయన్న ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని తలసాని తెలిపారు. డిఫెన్స్ ప్రాంతం అయినప్పటికీ అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యేలా చొరవ చూపారని గుర్తుచేశారు. అందుకే కంటోన్మెంట్ ప్రజల గుండెల్లో సాయన్నకు సుస్థిరస్థానం ఉందన్నారు. సాయన్న బిడ్డ అయిన నివేదితను కడుపులో పెట్టుకుని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని తలసాని వెల్లడించారు. నివేదిత గెలుపు కోసం ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అద్భుతంగా పనిచేస్తున్నారని అభినందించారు. కంటోన్మెంట్ లో ఇతర పార్టీలకు స్థానం లేదని తలసాని తేల్చిచెప్పారు. కాంగ్రెస్, బీజేపీలకు క్యాడరే లేదని చురకలంటించారు. ఆరు గ్యారెంటీలు.. కాంగ్రెస్ కే బూమరాంగ్ అవుతాయన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నా కంటోన్మెంట్ కు మాత్రం పైసా లాభం జరగలేదని మండిపడ్డారు. ఇక రోజుకో పార్టీ, పూటకో కండువా మార్చే నాయకులను పట్టించుకోవాల్సిన అవసరం లేదని తలసాని స్పష్టం చేశారు. అటు మల్కాజ్ గిరి ఎంపీగా రాగిడి లక్ష్మారెడ్డి విజయం సాధిస్తారని తలసాని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీల ఎంపీ అభ్యర్థులిద్దరూ నాన్ లోకల్ వారేనని... లోకల్ అయిన రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమన్నారు.

మరోవైపు కేసీఆర్ బస్సు యాత్ర మొదలవ్వగానే ఇతర పార్టీలకు భయం పట్టుకుందన్నారు తలసాని. కేసీఆర్ ప్రచారంపై 48 గంటల నిషేధం సరికాదన్నారు. క్రిశాంత్ అరెస్టును తలసాని తీవ్రంగా ఖండించారు. ఫేక్ కంప్లయింట్లతో అరెస్టులు చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. పార్లమెంటు ఎన్నికల ఫలితాల తర్వాత ఎలాంటి పరిణామాలు జరగబోతున్నాయో చూడాల్సిన అవసరముందని తలసాని వెల్లడించారు. అంతకుముందు మల్కాజ్ గిరి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కంటోన్మెంట్ లో ప్రచారసరళి గురించి నేతలను తలసాని అడిగి తెలుసుకున్నారు. కీలకమైన సలహాలు, సూచనలు చేశారు. ఈ సమావేశంలో మల్కాజ్ గిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్నతో పాటు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు అనితా ప్రభాకర్, నళిని కిరణ్, పాండు యాదవ్, భాగ్యశ్రీ శ్యాంకుమార్, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప హరి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ టీఎన్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆకుల హరి తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షో ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఉప్పల్ ఇంచార్జ్ మందముల పరమేష్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– ఉప్పల్ లో శుక్రవారం జరగనున్న సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షో కు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ,ఉప్పల్ నియోజకవర్గ ఇంఛార్జ్ పరమేశ్వర్ రెడ్డి,కోఆర్డినేటర్ సురేందర్ రెడ్డి,కెఈ ప్రసాద్ లు ఉన్నారు. వీరితోపాటు ఆగి రెడ్డి,తౌఫిక్ ,బొంతు శ్రీదేవి ,సింగి రెడ్డి ధనపాల్ రెడ్డి ,సుధాకర్ రెడ్డి రఫి ,గిరిబాబు ,బజార్ జగన్నాథ్ గౌడ్ ,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి ,వెంకటేశ్వర్ రెడ్డి ,యాదగిరి,ఆగం రెడ్డి ,శ్రవణ్ రెడ్డి ,అరుణ్ ,జలీల్ పశ ,తదితరులు పాల్గొన్నారు.



## పిర్జాదిగూడలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

వాయిస్ టుడే న్యూస్, మే 02 మేడిపల్లి : మల్కాజ్గిరి పార్లమెంట్ బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని త్రీవ డివిజన్ లో కోనేటి వెంకట్ ఆధ్వర్యంలో సాయికృష్ణ, సాయి ఐశ్వర్య, సత్యనారాయణపురం, సాయి ప్రియా కాలనీలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, అధ్యక్షులు బండారి రవీందర్, కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి పింగళి జోగి రెడ్డి, డివిజన్ కమిటీ సభ్యులు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

## నేడే బంజారా ఆత్మీయ సమ్మేళనం



ఎల్ బి నగర్ మే 2 (వాయిస్ టుడే) మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు హయత్ నగర్ కుంట్లూరు రోడ్ లో బంజారా సంఘం ఆత్మీయ సమ్మేళనం (%ాు% సెల్ మీటింగ్)లి స్వామి శంకర్ ఫంక్షన్ హాల్ వేదికగా జరుగనుంది కావున ఈయొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మేల్యే బాలు నాయక్ విచేయుచున్నారు. ఈయొక్క కార్యక్రమానికి ఎల్ బి నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ యూత్ కాంగ్రెస్ నాయకులు ఇతర ముఖ్య నాయకులు, ప్రతి ఒక్కరు హాజరు కాగలరని విజ్ఞప్తి చేస్తున్నాము.



## పదిలో ఎస్సార్ విద్యార్థుల ప్రతిభ

ఎల్ బి నగర్ మే 2(వాయిస్ టుడే) పదో తరగతి ఫలితాలలో వనస్థలిపురం ఎస్సార్ విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. 6 మంది 10/10 జిపిఏ, ఇద్దరు 9.8, 15 మంది 9.0 జిపిఏ నుండి 9.7 జిపిఏ సాధించారు. ఉత్తి ర్ణత సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ సమతా ఠాగూర్ మంగళవారం పాఠశాలలో అభినందించారు.

## పదకొండేండ్లకే గౌరవ డాక్టరేట్ కలశనాయుడుకు అరుదైన గౌరవం



హైదరాబాద్: తెలుగుతేజం చిన్నారి కలశనా యుడు అరుదైన గౌరవాన్ని దక్కించు కుంది. పదకొండేండ్లకే గౌరవ డాక్టరే ట కు ఎంపికైంది. కలశ సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించిన యూనైటెడ్ నేషన్స్ గ్లోబల్ పీస్ కౌన్సిల్ ఇటీవలే గౌరవ డాక్టరేట్ను ప్రకటించింది. ప్రపంచంలోనే అతి పిన్న వయస్కురాలిగా, సమాజ సేవ కురాలిగా కలశ గుర్తింపు తెచ్చుకుంది. అక్షర కలశ సంస్థ ద్వారా సేవా కార్య క్రమాలు, మహిళలకు అవార్డులివ్వ డంతో పాటు గ్రీన్ననను నిర్వహిం చింది.

## ఎల్ బి నగర్ నియోజకవర్గం, చంపాపేట్ డివిజన్, BRS పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరికలు

ఎల్ బి నగర్ మే 2(వాయిస్ టుడే) టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్,ఎల్ బి నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గౌరవ శ్రీ మధు యాష్కి గౌడ్ ఆధ్వర్యంలో, హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ రఘుమా రెడ్డి సమక్షంలో మాజీ బీ ఆర్ ఎస్ నాయకులు రజినీ రెడ్డి ,లక్ష్మి ,నాగమణి ,స్రవంతి , విమల తోపాటు తదితరులు కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. వారితో పాటు హనుమాన్ దేవాలయం దర్శకుడు కిరణ్ కుమార్ బిల్లకాంతి తదితరులు వున్నారు.



## ఘట్కేసర్ మున్సిపాలిటీ కార్నర్ సమావేశం..!

### మల్కాజిగిరి పార్లమెంట్ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ను గెలిపించండి

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునితా మహేందర్ రెడ్డి గెలుపు లక్ష్యంగా పని చేయాలి

### టీపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ తోటకూర వజ్రేష్ యాదవ్..!

వాయిస్ టుడే న్యూస్, మే 02 మేడిపల్లి : గురువారం ఘట్ కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్లోల సునితా మహేందర్ రెడ్డి గెలుపు లక్ష్యంగా ఘట్ కేసర్ మున్సిపాలిటీ లో కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ లో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునితా మహేందర్ రెడ్డి గెలుపు లక్ష్యంగా పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాపోలు రాములు, బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్,ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు మామిడ్ల ముత్యాలు యాదవ్,ఘట్కేసర్ మున్సిపాలిటీ చైర్మన్ పావని, జంగయ్య యాదవ్,మాజీ ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులు,కౌన్సిలర్లు, కంటెస్టెంట్ కౌన్సిలర్లు,యూత్ కాంగ్రెస్, మహిళా,అనుబంధ సంఘాల నాయకులు నాయకురాలు, పాల్గొన్నారు.



## పోలీసు ఉద్యోగాన్ని ఉద్యమానికి అంకితం చేసిన భోర్గి సంజీవ్

### కంటోన్మెంట్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా బోర్గీ సంజీవ్

### కరపత్రాలు పంచుతూ ఇంటింటా ఎన్నికల ప్రచారం

కంటోన్మెంట్, మే 2 (వాయిస్ టుడే ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర సాధనకై తన పోలీసు ఉద్యోగాన్ని ఉద్యమానికి అంకితం చేశానని, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తనను ఆశీర్వదించాలని యం. బోర్గి సంజీవ్ ప్రజలను కోరారు. గురువారం నాడు నియోజకవర్గంలోని న్యూ బోయిన్ పల్లిలో, పేరుకు మహేందర్ ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి సంజీవ్ మాట్లాడుతూ... నాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోలీసు యూనిఫాంలో అసెంబ్లీలో జై తెలంగాణ నినాదం వినిపించానని, నేడు ప్రజల గొంతుకనై ప్రజల కష్టాలను అసెంబ్లీలో ప్రశ్నిస్తానని చెప్పారు. 2016లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు తనను సర్వీసుల నుంచి, కెసిఆర్ ప్రభుత్వం తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం పోరాటం చేస్తే ఇంకా ఉన్నతమైన పదవులు వస్తాయని ఆశతో ఉద్యమాన్ని ఉధృతంగా చేశామని, కానీ కెసిఆర్ ప్రభుత్వ ఉద్యమకారులను వారి ఆశలను విస్మరించిందని తెలిపారు. నిజాయితీగా పనిచేసే తెలంగాణ ఉద్యమ నాయకుడిని కంటోన్మెంట్ నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా మి ముందుకు వస్తున్నాను, ప్రజలందరు తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే తెలంగాణ అమరవీరుల ఆశయ సాధన కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. తనదైన శైలిలో నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. తను ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని మీ వంతుగా పది రూపాయలైనా సరే ఆర్థికంగా సహాయం చేసి నన్ను ముందుకు నడిపిస్తారని కోరుతూ, 6305571634 నెంబర్ కు గూగుల్ పే, కానీ ఫోన్ పే గాని,మీ యొక్క ఆర్థిక సహాయాన్ని అందించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో పేరుక మహేందర్, కృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## సునీత మహేందర్‌రెడ్డికే విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయండి

### ఉప్పల్ నియోజకవర్గం ఇంఛార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేయాలని ఉప్పల్ నియోజకవర్గం ఆ పార్టీ ఇంఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సునీత మహేందర్‌రెడ్డి గెలుపుతోనే దేశానికి మలుపు సాధ్యమన్నారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఉప్పల్‌లోని స్వరూప్ నగర్ మరియు శేషసాయి నగర్ కాలనీలో సునీత మహేందర్‌రెడ్డి గెలుపు కోసం పరమేశ్వర్‌రెడ్డి పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ సునీత మహేందర్‌రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారుఈ కార్యక్రమం లొ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మల్లికార్జున నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేయండి

### ఉప్పల్ నియోజకవర్గం ఇంఛార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేయాలని ఉప్పల్ నియోజకవర్గం ఆ పార్టీ ఇంఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సునీత మహేందర్‌రెడ్డి గెలుపుతోనే దేశానికి మలుపు సాధ్యమన్నారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఉప్పల్‌లోని మల్లికార్జున్ నగర్ కాలనీలో సునీత మహేందర్‌రెడ్డి గెలుపు కోసం పరమేశ్వర్‌రెడ్డి పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ సునీత మహేందర్‌రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా అవినీతికి పాల్పడలేదని ప్రమాణం చేసేందుకు సిద్ధమా బండి సంజయ్



## పోలీసులు కస్టడీలో నలుగురు అక్రమ భూ ఆక్రమణ నిందితులు

కరీంనగర్ మే 02(వాయిస్ టుడే )నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి వాటినే నిజమైనవిగా చూపించి ఇంటిస్థలాన్ని కాజేయడమే గాక విక్రయదారులను బెదిరింపులకు గురిచేసి డబ్బు దోపిడీకి పాల్పడినందుకు గాను, బాధితుడు కరీంనగర్ బ్యాంకు కాలనీ కి చెందిన దొమ్మటి యుగందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 18 వ డివిజన్ కార్పొరేటర్ సుదగోని మాధవి తో పాటు ఆమె భర్త కృష్ణ గౌడ్, కొత్త జైపాల్ రెడ్డి లతో పాటు మున్సిపల్ ఆర్ ఐ/ సీనియర్ అసిస్టెంట్ జంకె శ్రీకాంత్ , మున్సిపల్ బిల్ కలెక్టర్ కొత్తపల్లి రాజు తో సహా మొత్తం 12 మంది పై కొత్తపల్లి పోలీసుస్టేషన్ లో కేసు నమోదు కాగా, అందులో నలుగురైన

మొహమ్మద్ ఫిరోజ్ ఖాన్ , రేకుర్తి , కాంపెల్లి రామాంజనేయులు గట్టుబుత్కూరు, జంకె శ్రీకాంత్ (మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ / ఆర్ ఐ ) విద్యానగర్, కొత్తపల్లి రాజు, సీతారాంపూర్. లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన విషయం తెలిసిందే, కాగా కేసుకు సంబందించిన మరింత కీలక సమాచారం సేకరించేందుకు నలుగురు నిందితులని కోర్టు అనుమతి ద్వారా ఈ రోజు అనగా గురువారం ఉదయం 10.30 గంటల నుండి శుక్రవారం ఉదయం 10.30 గంటల వరకు కొత్తపల్లి పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. కస్టడీకి తీసుకున్న నలుగురు నిందితులను విచారణతో పాటు ఇళ్లల్లో సోదాలు నిర్వహించి పలు కీలక డాక్యుమెంట్లను స్వాదీన పరుచుకున్నారని రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.



## కమలం పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం

రాజన్న సిరిసిల్ల జిల్లా వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి మే 2: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో రాజన్నపేట, అల్మాస్ పుర్ గ్రామాలలో కార్యకర్తలతో కలిసి బండి సంజయ్ కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత గ్యారెంటీ ఇస్తూ తెలంగాణ ప్రజలను మోసగించిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని పది సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని అవినీతిమయం చేసిన బిఆర్ఎస్ పార్టీని ఎన్నిక లలో ప్రజలు బుద్ధి చెబుతారని, గ్రామాలలో ప్రజలు భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ వైపు ఉన్నారని ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని అన్నారు . మరోసారి నరేంద్ర మోడీ ని ప్రధానమంత్రిగా చూడాలని గ్రామాలలో ప్రజలు కోరుకుంటున్నారన్నారు.గ్రామ ప్రజలందరూ బండి సంజయ్ కుమార్ కి మీ మద్దతు తెలిపి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ రాజి రెడ్డి, మద్దుల బుగ్గారెడ్డి, ఉడుగుల యాదగిరి, ప్రశాంత్, కమ్మరి ఆంజనేయులు,బాల గౌడ్, కిరణ్ నాయక్, చందుపట్ల లక్ష్మారెడ్డి, గణేష్,శ్రీశైలం, బంధారపు లక్ష్మారెడ్డి, సంజీవరెడ్డి,కృష్ణ హరి, బొమ్మడి స్వామి, వంగల రాజు, నంది నరేష్, సత్యం రెడ్డి,బలగం శ్రీను, మంత్రి శ్రీను, బోడావత్ రవి, ధరావత్ రవి,సాగర్, శ్రీకాంత్,ప్రకాష్,వేణు,దయాకర్, హరికృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు మండల నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

### బండి సంజయ్, రాణి రుద్రమదేవిపై విరుచుకుపడ్డ మేనేని రోహిత్ రావు



కరీంనగర్ మే 02(వాయిస్ టుడే )బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి కరీంనగర్ లో బుధవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర రవాణా శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ పై పలు ఆరోపణలు చేయడం తో పాటు రాణి రుద్రమదేవి టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి రోహిత్ రావు పొన్నం ప్రభాకర్ కావాలని 10 కోట్ల వరకు ఖర్చు పెట్టించి చివరకు టికెట్ ఇవ్వకుండా మోసం చేశారని చేసిన వ్యాఖ్యల తీవ్రంగా ఖండిస్తూ. టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేనిణి రోహిత్ రావు ఆధ్వర్యంలో కరీంనగర్ లోని స్థానిక మైత్రి హోటల్లో పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ నేపథ్యంలో మొదట నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, పీసీసీ కార్యదర్శులు వైద్యుల అంజన్ కుమార్ మరియు రహమాత్ హుస్సేన్, మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చర్ల పద్మ, బీసీ జిల్లా అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, మరియు మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ ఆకారపు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ముక్త కంఠం తో పొన్నం ప్రభాకర్ రాణి రుద్రమదేవి చేసిన నిరధారణ ఆరోపణలు వెంటనే ఉపసంహరించుకోవడంతో పాటు క్షమాపణలు కోరాలని డిమాండ్ చేశారు. లేని పక్శంలో తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

తర్వాత టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి మేనేని రోహిత్ రావు మాట్లాడుతూ రాణి రుద్రమదేవి నిజానిజాలను పూర్తిగా తెలుసుకొని ఆరోపణలు చేయాలని, మచ్చలేని మహా నాయకుడు పొన్నం ప్రభాకర్ కొత్త కారులో చెక్కర్లు కొడుతున్నారు అంటూ పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఎటువంటి ఆధారాలు లేకుండా ఒక రాష్ట్రానికి మంత్రి అయిన పొన్నం ప్రభాకర్ ఇటువంటి వ్యాఖ్యలు చేసిన రాణి రుద్రమదేవి అజ్ఞానాన్ని చూస్తే హాస్యస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. తాను చెప్పిన టొయోట వెల్ఫేర్ అనే కారు నెంబర్ ప్లేట్ చెప్పమని అదే విధంగా ఎక్కడ పార్క్ చేసి ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు. అదే విధంగా మంత్రి చేసిన ఇతర ఆరోపణలు అన్నింటికి తగిన ఆధారాలను చూపించాలని కోరారు. ఇలాంటి వ్యాఖ్యల్ని వెనక నుండి చెప్పిస్తున్న బండి సంజయ్ రోహిత్ రావు సూటిగా ఒక ప్రశ్న విసిరారు. కరీంనగర్ కి ఒక ఎంపీగా మీరు ఏమి అభివృద్ధి చేశారు చూపించండి అని ఇదే విషయమై కరీంనగర్ లోని కమాన్ చౌరస్తా లో ఇందిరా చౌక్ లో డ్యామ్ కట్టపై తీగల వంతెన పై లేదా మీకు ఎంతగానో ఇష్టమేన మహాశక్తి ఆలయానికి వచ్చి పొన్నం ప్రభాకర్ చేసిన అభివృద్ధిని చూపించడానికి సిద్ధంగా ఉన్నామని సవాలు విసిరారు.

ఇదే బండి సంజయ్ నిర్వహించిన ప్రజా సంగ్రామ యాత్రలో ఎంతోమందికి పలు నియోజకవర్గాలకు చెందిన వారికి టికెట్లు ఇస్తామని హామీ ఇచ్చి వందల కోట్లు దండుకొని నమ్మకద్రోహం చేసిన మాట వాస్తవం కదా..? ఇలా సేకరించిన పాదయాత్ర నిధులతో పాదయాత్ర నిర్వహించడమే కాకుండ దొంగ లెక్కలు చూపించి బిజెపి అధిష్టానం నుండి డబ్బలు సేకరించింది నిజం కదా అని తీవ్రమైన ఆరోపణలు చేశారు.

అదే విధంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ నివాసి ఐన సిరిసిల్ల నియోజకవర్గపు బిజెపి అభ్యర్థి రాణి రుద్రమదేవి కి సిరిసిల్ల కి ఉన్న సంబంధం ఏంటని, అత్యధిక సామజిక వర్గమైన పద్మశాలి కులస్తుడైన లగిశెట్టి శ్రీనివాస్ కి టికెట్ ఇవ్వకపోవడం వెనక ఏం ఆంతర్యం ఉన్నదో అని ప్రశ్నించారు. కేవలం కేటీఆర్ని సునయసంగా గెలిపించాలానే ఉద్దేశంతోనే ఒక దమ్మీ అభ్యర్థి రాణి రుద్రమదేవి బరి లో దింపిన మాట వాస్తవం కదా అని ప్రశ్నించారు. బండి సంజయ్ రాణి రుద్రమదేవి పై ఎందుకంత ప్రేమో వారికే తెలియాలని వాక్యానించారు. తనపై రుద్రమదేవి చేసిన ఆరోపణకు దీటుగా తనకింతగానో ఇష్టమైన మల్లికార్జున స్వామి చిత్రపటంపై ప్రమాణం చేసి మీడియా మిత్రుల సమక్షంలో పొన్నం ప్రభాకర్ తనపై రాణి రుద్రమదేవి చేసిన ఆరోపణలు అవాస్తవమని తెలిపారు. ఇదే సందర్భంగా బండి సంజయ్ నిజంగానే మగాడైతే, నిక్కసేన హిందువే అయితే రామ భక్తునివే ఐతే బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా ఏలాంటి అవినీతికి పాల్పడలేదని దైవ సాక్షిగా ప్రమాణం చేయడానికి సిద్ధమా అని డిమాండ్ చేసారు. ఈ మీడియా సమావేశంలో రోహిత్ రావు గారితో పాటు సుడా చైర్మన్ మరియు నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చర్ల పద్మ, మానకొండూరు మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, పిసిసి నాయకులు రహమాత్ హుస్సేన్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి బొబ్బిలి విక్టర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్, మైనారిటీ

సెల్ జిల్లా అధ్యక్షుడు తాజుద్దీన్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పూరం రాజేశం, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బానోతు శ్రవణ్ నాయక్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆకారపు భాస్కర్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు అనిల్, కొత్తపల్లి మండల అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్, కొత్తపెల్లి పట్టణ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, రూరల్ మండల అధ్యక్షులు కామిరెడ్డి రామిరెడ్డి, కొత్తపెల్లి కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సిరిపురం నాగప్రసాద్, జేరిపోతుల వాసు, భూక్యా ప్రేమ్ నాయక్, మహమ్మద్ అమీర్, బుర్ర హరీష్ గౌడ్, కాశిపాక రాకేష్, వడ్డేపల్లి విష్ణువర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం పర్యటన సందర్భంగా భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



రాజన్న సిరిసిల్ల జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి మే 2: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా గురువారం సాయంత్రం పోలీస్ అధికారులతో కలసి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి,భద్రతా చర్యల్లో భాగంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి బందోబస్తు పరంగా చేయవలసిన ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు.భద్రత చర్యల్లో ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించాలని సూచించారు. అనంతరం బహిరంగ సభాస్థలి, ముఖ్యమంత్రి ప్రయాణించే రూట్ మ్యాప్, హెలిప్యాడ్, వి ఐ పి పార్కింగ్, ట్రాఫిక్ రూట్లు సభాస్థలికి వచ్చి వెళ్లే దారులు , జనరల్ పార్కింగ్ ప్రదేశాలను ను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.



## కర్ణాటకలో మోస పూరిత పాలన

### ఓటర్లంతా బీజేపీని ఆదరించండి

### మానకొండూర్ అసెంబ్లీ ప్రవాసి ప్రభారీ ఆర్.మారుతి

కరీంనగర్ మే 02(వాయిస్ టుడే )కర్ణాటక లో గ్యారంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వల్ల మోస పూరిత పాలన జరుగుతుందని కర్ణాటక రాష్ట్ర బీజేపీ నాయకులు, మానకొండూర్ అసెంబ్లీ ప్రవాసి ప్రభారీ ఆర్ మారుతి ఆరోపించారు.జాతీయ పార్టీ సూచనల మేరకు కరీంనగర్ పార్లమెంట్ పరిధి పర్యటన సందర్భంగా బుధవారం మండలంలోని రేణికుంట, గొల్లపల్లి, కొత్తపల్లి గ్రామాల్లోని కార్యకర్తలను కలిసి ఓటర్లను మాట్లాడి బీజేపీ కే ఓటయ్యాలని అభ్యర్థించారు.బూత్ స్థాయిలో బీజేపీ సంస్థాగత నిర్మాణం విషయంలో కార్యకర్తలకు సూచనలు ఇచ్చారు.కర్ణాటక లో మోసపూరిత హామీలిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క వైపల్యాలను తెలంగాణ ప్రజలు తెలపాలని కోరారు.మరోసారి ప్రధాని గా నరేంద్ర మోడీ నే ఉండాలని దేశ వ్యాప్తంగా ప్రజలంతా కోరుతున్నారని పేర్కొన్నారు.బీజేపీ తోనే ప్రజలకు అవినీతి లేని పాలన ఉంటుందని అన్నారు.ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలంతా బీజేపీ ని ఆదరించాలని కోరారు.కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న బండి సంజయ్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించి,మోదీ సంకల్పించిన 400 ఎంపీ సీట్లలో భాగస్వాములు కావాలని కోరారు. ఆయా గ్రామాలలో ప్రచారం నిర్వహించి, వివిధ పార్టీలకు సంబందించిన ముఖ్య నాయకులతో పాటుగా కీలకమైన వ్యక్తులతో కలిసి ముచ్చటించారు.మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, కో కన్వీనర్ బత్తిని స్వామి,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,నావికాదళ మాజీ ఉద్యోగి మేడిపల్లి జనార్ధన్ రెడ్డి, బూత్ అధ్యక్షులు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

## ఈ నెల 8న వేములవాడకు మోడీ రాక



రాజన్న సిరిసిల్ల జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి మే 2:ఈనెల 8న వేములవాడకు మన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా నాయకులు కార్యకర్తలు అభిమానులు అత్యధిక సంఖ్యలో తరలి రావాలని బిజెపి మండల అధ్యక్షుడు ఫోఃచెట్టి రాకేష్ పిలుపు నిచ్చారు .చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని పురగిరి క్షత్రియ సంఘంలో ఏర్పాటు చేసిన బూతు స్థాయి సన్నిహిత సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 8న వేములవాడకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటు ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా వేములవాడ రాజన్న దర్శించుకొని అనంతరం అక్కడ ఏర్పాటు చేసే బహిరంగ సభలో ప్రసంగిస్తారని తెలిపారు నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు, భూత అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్‌లు, మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లు తెచ్చింది బిజెపి

### పదేళ్లలో రిజర్వేషన్లు ఇచ్చిన బిజెపి , ఇప్పుడు రిజర్వేషన్లు ఎందుకు రద్దు చేస్తుంది

### సిఎం రేవంత్ రెడ్డి రిజర్వేషన్ల అంశంతో ప్రజల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్నారు

### ఆరు గ్యారెంటీ అమలు చేయలేక రేవంత్ రెడ్డి పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నారు

### మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, బాస సత్యనారాయణ రావు



కరీంనగర్ మే 02(వాయిస్ టుడే )అగ్రవర్ణాల పేదలకు ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు తెచ్చిన బిజెపిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని , నేడు బిజెపి రిజర్వేషన్లు రద్దు చేస్తుందని పనికిమాలిన రాజకీయాలు చేస్తూ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ మండిపడ్డారు. గురువారం కరీంనగర్లోని పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడి చి , దేశంలో ఎమర్జెన్సీ విధించి చీకటి రోజులు తెచ్చిన చరిత్ర కాంగ్రెస్ కే ఉందన్నారు. అంబేద్కర్ ఎన్నికల్లో పోటీ చేస్తే ఓడగొట్టిన చరిత్ర కూడా కాంగ్రెస్ దేనన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంపై , రిజర్వేషన్ ల పై కాంగ్రెస్ కు గౌరవం లేదని, అందుకే దుష్ప్రచారాలు చేస్తు ప్రజల్లో గందరగోళం సృష్టించడానికి ప్రయత్నిస్తుందన్నారు. బిజెపి అంబేద్కర్ రాజ్యాంగానికి కట్టుబడి పని చేస్తుందని, అందరికీ రిజర్వేషన్ల ఫలాలు అందాలనే లక్ష్యంతో పనిచేస్తుందన్నారు. అగ్రవర్ణాలు , బీసీ, ఎస్టీ , ఎస్సీ, మైనారిటీలు బిజెపి కి అండగా ఉన్నారనే అక్కసుతో కాంగ్రెస్ ఆయా వర్గాల మధ్య చిచ్చు పెట్టడానికి కుటిల రాజకీయాలు చేస్తుందని, స్వయంగా కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందులో భాగస్వామ్యం అయినందుకే ఢిల్లీ పోలీసులే నోటీసులు ఇచ్చారన్నారు. ముఖ్యంగా దేశ ప్రధానియే ఒక బీసి, దేశానికి మొదటిసారి గిరిజన మహిళను రాష్ట్రపతిని చేసింది, అంబేద్కర్ కి భారత రత్న ఇచ్చి గౌరవించింది బిజెపి నే అన్నారు. బిజెపికి దేశవ్యాప్తంగా ఉన్న ఆదరణ, అన్ని వర్గాల ప్రజల మద్దతు ను కాంగ్రెస్ నేడు జీర్ణించుకోలేకపోతుందని , అందుకే చౌకబారు పనికిమాలిన రాజకీయాలు చేస్తుందని వారు దుయ్యబట్టారు. ప్రధానంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గారెంటీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని , అందుకే ప్రజల దృష్టిని మరల్చడానికి అవాస్తవమైన రిజర్వేషన్ల రద్దు అంశంతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తుందన్నారు. సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీ కల్పిత అవాస్తవమైన రిజర్వేషన్ల రద్దు అంశాన్ని వైరల్ చేసి, రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తుందని, దీన్ని బిజెపి పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు . రిజర్వేషన్ల అంశంతో కులాల మధ్య చిచ్చుపెట్టే రాజకీయాలను కాంగ్రెస్ మానుకుంటే మంచిదని హెచ్చరించారు. అనంతరం బిజెపి దళిత మోర్చ రాష్ట్ర కార్యదర్శి జాడి బాల్ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిజెపికి ఉన్న ప్రజాదరణ కాంగ్రెస్కు లేదని , అందుకే రిజర్వేషన్ల పేరిట చిల్లర రాజకీయాన్నిమొదలుపెట్టిందన్నారు. రిజర్వేషన్ లు అందరికీ అందించడానికి కోసం బిజెపి గత పదేళ్లుగా ఎంతో కృషి చేసిందన్నారు. అలాంటి రిజర్వేషన్లు ప్రస్తుతం కళ్ళముందు కనబడుతున్నాయన్నారు. రిజర్వేషన్లు బిజెపి రద్దు చేస్తుందని ముఖ్యమంత్రి ప్రకటించడం అవివేకమన్నారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గంట నలిని, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురుశెట్టి సంపత్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు యువ క్రాంతి, ఉప్పరపల్లి శ్రీనివాస్, కొడిమ్యాల రవీందర్ రెడ్డి, రమణారెడ్డి , బీజేవైఎం రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి బండారి గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ రాజన్న గుడికి ఎన్ని నిధులు తెచ్చావు

### ముంపు గ్రామాల గుండె చప్పుడు తెలిసిన వాడిగా మీకు తోడుగా ఉంటా

### ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్





రాజన్న సిరిసిల్ల జిల్లా వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి మే 2: కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా గురువారం వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం, సంకెపల్లి గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మే 13 న జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లో రాజేందర్ రావు అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. నాలుగున్నర మాసాల క్రితం బీఆర్ఎస్ పక్కన పెట్టినట్లుగా బిజెపిని కూడా పక్కన పెట్టాలని,రాజన్న సాక్షిగా ముంపు గ్రామాల ప్రజలకు ఇచ్చిన మాటను కేసీఆర్ తప్పారు అని గుర్తు చేశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పని అయిపోయిందని,పది సంవత్సరాలు అధికారంలో ఉండి బిఆర్ఎస్ వారు ఏనాడు కూడా ప్రజలను పట్టించుకోలేదన్నారు. బిఆర్ఎస్ పాలనలో కేవలం వారి కుటుంబ సభ్యులు మాత్రమే బాగుపడ్డారన్నారు.

బండి సంజయ్ రాజన్నకు అణ పైసా అయిన తెచ్చావా, ప్రసాదం పథకం ద్వారా రాజన్న కు ఎన్ని నిధులు తెచ్చావు..


బిజెపి వారు దేశంలో నిరుద్యోగం పెరిగేలా చేశారు, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతున్నారన్నారు .. నిత్యవసర ధరలు పెంచి పేదవారి నడ్డి విరిచారని దుయ్య బట్టారు. దేశంలో 400 సీట్లు ఇవ్వాలని బీజేపి వారు అడుగుతున్నారు. మూడో సారి బీజేపి అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు రిజర్వేషన్లను రద్దు చేస్తుందన్నారు. మన ఓట్లతో గెలిచిన బండి సంజయ్ ముంపు గ్రామాలకు ఎప్పుడూ అయిన వచ్చావా? ముంపు గ్రామాల సమస్యల పై బండి సంజయ్ కు చిత్త శుద్ధి లేదన్నారు. ఎన్నికలప్పుడు వచ్చే వారు కాదు ఎన్నికలు ఉన్న లేకున్న వచ్చే వారిని ఆశీర్వదించండి..వినోద్ కుమార్ నాన్ లోకల్ అతను వరంగల్ జిల్లా వాసి. ముంపు గ్రామాల సమస్యలు పై మి గళం లో గలమెత్త, మీ పాదంలో పాదం కలిపిన వాడిగా మీ సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తాంమన్నారు. గతంలో పీసీసీ హెూదాలో రేవంత్ రెడ్డి సంకపల్లి లో బస చేశారు. మన సమస్యలు ముఖ్యమంత్రికి తెలుసు త్వరలోనే వాటికి పరిష్కారం చూపుతారని ముంపు గ్రామాల ప్రజలకు 5లక్షల 4వేయిలు ఇస్తామని, గత అసెంబ్లీ సమావేశాల్లో ముంపు గ్రామాల సమస్యలను ప్రస్తావించలేదన్నారు. ముంపు గ్రామాల సమస్యల పై వెనక్కి పోయే ప్రశ్నే లేదు ఉపాధి పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం,

**గతంలో జిల్లా కలెక్టర్ తో సమావేశంలో చర్చించాం..**

మత్స్యకారులకు ఫిషరిష కల్చర్ ద్వారా ఉపాధి కల్పిస్తున్నాం, అణుపురం లో కుట్టు మిషన్ శిక్షణ ఇస్తున్నాం .. మిలెట్ల తయారీ ద్వార ఉపాధి కల్పిస్తున్నాం.. గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ వారు ముంపు గ్రామాల సమస్యలను పట్టించుకోలే, అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో సంకపల్లి లో 45 ఇండ్లకు గెజిట్ ఇప్పించాం, రాష్ట్ర ప్రజలకు మాట ఇచ్చాం దాని ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. 3600 అధికారంలో ఉన్న బీజేపి వారు ప్రజలకూ ఏమి చెయ్యలేదు. బీజేపి, బిఆర్ఎస్ ప్రజలను మోసం చేసింది, పేదల గురించి ఆలోచించేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని దేశంలో పెదల కష్టాలు తెలుసుకోవడం కోసం రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారు. పాంచ్ న్యాయ పేరిట సంక్షేమ పథకాలను అమలు చేస్తాం,

బీజేపి వారు రాముడితో, అక్షింతలతో రాజకీయం చేస్తున్నది అని దేవుడు గుడిలో ఉండాలి భక్తి గుండెల్లో ఉండాలి, అయోధ్య రామాలయం పూర్తి కాక ముందే ఓట్ల కోసం అక్షింతలను పంచారు..రాజేందర్ రావు మృదు స్వభావి, విద్యావేత్త గతంలో వినోద్ కుమార్ కు, బండి సంజయ్ కు అవకాం ఇచ్చారు. రాజేందర్ రావు కు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. జోడేద్దుల్లాగా పనిచేస్తాం మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటాం మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తు పైవే సి రాజేందర్ రావును భారీ మెజారిటీతో గెలించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట మండలంలో ఊపందుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రచారం



రాజన్న సిరిసిల్ల జిల్లా వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి మే 2: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిశాల రాజేందర్రావు ను భారీ మెజార్టీతో గెలిపించాలనీ కోరుతూ ఎల్లారెడ్డిపేట మండలం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దోమ్మాటీ నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్. లు బండలింగంపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అలాగే ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గ్రామ శాఖ అధ్యక్షులు చెన్ని బాబు తో పాటు జిల్లా నాయకులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ మండల శాఖల అధ్యక్షులు, వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు, ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటీ నరసయ్య ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి లు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులందరినీ గెలిపించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డిని గెలిపించినట్లు ప్రజలు అందరూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను పార్లమెంటు సభ్యులుగా గెలిపించి కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా గెలిపించాలని వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అవినీతి అక్రమాలకు పాల్పడి మచ్చలేని నాయకుడైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ , మాజీ మంత్రి కేటీఆర్,హరీష్ రావులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఇది తెలంగాణ ప్రజలందరూ గమనిస్తున్నారని గత అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి గట్టిగా ప్రజలు బుద్ధి చెప్పిన ఇంకా బుద్ధి రావడం లేదని తిరిగి పార్లమెంటు ఎన్నికల్లో కూడా అదే రీతిన బిఆర్ ఎస్ పార్టీ కి,బిజెపి పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలని వారు విజ్ఞప్తి చేశారు. బి ఆర్ ఎస్ పార్టీ ఎన్నో వాగ్దానాలు చేసి పది సంవత్సరాల కాలంలో ఒక్క వాగ్దానం కూడా పూర్తి చేయలేదని వారు తీవ్రంగా విమర్శించారు. అందుకే ఈసారి కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు పట్టం కట్టారన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అయింది ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయడం జరిగింది , అయినప్పటికీ బీఆర్ఎస్ బిజెపి పార్టీలు కాంగ్రెస్ అమలు చేస్తున్న గ్యారెంటీలను నమ్మొద్దని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే పార్లమెంట్లో కూడా 14 ఎంపీ స్థానాలు ఉంటేనే మరింత అభివృద్ధి మరెన్నో సంక్షేమ పథకాలు అమలు చేసుకోవచ్చని ప్రజలు ఇది గ్రహించాలని బిఆర్ఎస్ , బిజెపి లకు ఓటు వేసి ఓటును పాడు చేసుకోవద్దని వారు కోరారు. కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావ్ హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని వారు కోరారు. బండలింగంపల్లి లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గడప గడప కు తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓటర్ల ను ఓట్లు అభ్యర్థించారు , ఎల్లారెడ్డిపేట, రాచర్ల బొప్పాపూర్ , అల్మాస్పూర్ అక్క పెల్లి, దుమాల వివిధ గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లారెడ్డిపేట మాజీ సర్పంచ్ నేవూరి వెంకటరెడ్డి పరిశీలించారు.

# మహిళలు, యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా పోలీస్‌లను సంప్రదించండి

**మహిళలు పని చేసే ప్రదేశాల వద్దకి వెళ్లి అవగాహన కల్పిస్తున్న జిల్లా షీ టీమ్ బృదం.**

**జిల్లా వ్యాప్తంగా రద్దీగాల షీ టీమ్ సిబ్బంది మఫ్టీలో నిఘా.**

**మహిళలను వేధిస్తున్న పోకిరీలపై 04 కేసులు , 03 పెట్టి కేసులు నమోదు.**

**మహిళలు,బాలికలు,విద్యార్థినిలు వేధింపులకు గురైనట్లు అయితే వెంటనే జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 లేదా డయల్ 100 కు పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి మే 2: విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు. జిల్లాలో షీ టీమ్స్ బృందాల ద్వారా కళాశాలలో, పాఠశాలల్లో, విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఏప్రిల్ నెలలో షీ టీమ్ కు వచ్చిన ఫిర్యాదులలో 04 ఎఫ్ ఐ ఆర్ లు, 03 పెట్టి కేసులు నమోదు చేసి మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న వారిని గుర్తించి వారియెక్క తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. మహిళలపై జరుగు నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. పోలీస్ శాఖ మహిళా భద్రతకు కొరకు జిల్లా వ్యాప్తంగా షి టీమ్స్ ఏర్పాటు చేసి ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థినీలు, యువతులు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదని చెప్పారు. మహిళలు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని , ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు .ఎవరైనా ఆకతయులు మహిళలను, యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించాలని, నేరుగా సంప్రదించలేని వారు షీ టీమ్ నంబర్ 87126 56425 డయల్ 100 కు సమాచారం ఇవ్వగలరు మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచడతాయని ఎస్పీ తెలిపారు.



## జమ్మికుంట మండలంలో పొన్నం ప్రభాకర్ ఎన్నికల ప్రచారం

జమ్మికుంట మే 2(వాయిస్ టుడే): హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు , హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్,ఇతర ముఖ్య నేతలు. నాగంపేట సర్కిల్ వద్ద జరుగుతున్న కార్నర్ మీటింగ్ లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ ఇతర ముఖ్య నేతలు.

**మంత్రి పొన్నం ప్రభాకర్ కామెంట్స్:** మే 13 న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేందర్ రావు గారికి ఓటు వేసి గెలిపించండి . మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్ లో గెలవకున్న రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకొచ్చారు.. కాంగ్రెస్ పార్టీకి ఎన్నికలకు ముందు ఆరు గ్యారంటీ లు ఇచ్చాం..అమలు చేస్తున్నాం..

ఆరు గ్యారంటీ లు ఏమయ్యాయి అంటున్నారు.. మీరు అధికారంలోకి రాక ముందే

బీజేపీ నల్లధనం తెచ్చి ప్రతి ఖాతాలో 15 లక్షలు వేస్తామన్నారు..వచ్చాయా..? సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు.. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్నారు..రైతులకు పెన్షన్ ఇస్తామన్నారు.. తెలంగాణ విభజన హామీలు అమలు చేయలేదు.. నల్ల చట్టాలు తెచ్చి ఇబ్బందులు పెట్టారు . ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారు.. బండి సంజయ్ నియోజకవర్గంలో తిరగక.. ఎక్కడ అభివృద్ధి చేయక అక్షింతలు పంచి రాముడి ఫోటో పెట్టీ ఓట్లు అడుగుతున్నారు.. మనమంతా హిందువులం కాదా. 10 ఏళ్లు బీజేపీ అధికారంలో ఉండి ఈ పార్లమెంట్ సభ్యుడు 5 ఏళ్లు ఉండి ఎం చేశారు.. నేను ఎంపిగా ఉన్నప్పుడు జమ్మికుంట మండలానికి మోడల్ స్కూల్ తెచ్చిన, కస్తూర్బా పాఠశాల ఇచ్చిన , రైల్వే స్టేషన్ తెచ్చిన ,ఫైర్ స్టేషన్ తెచ్చిన , బోర్లు వేశా.. తిరుపతి రైలు తెచ్చిన.. బ్రిడ్జి పూర్తిచేసిన.. పని చేయడానికి దైర్యం ఉండాలి. బండి సంజయ్ వాళ్ల నాన్న ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో టీచర్ అంట.. రాజేందర్ రావు చదువుకున్న వ్యక్తి.. ఆలోచన ఉంది.. దానికి తోడు మేమున్నాం.. 7 నియోజకవర్గాల్లో నలుగురం ఎమ్మెల్యేలము ఎంపి గెలిస్తే మీ సమస్యలు పరిష్కరిస్తాము.. 2004-14 మధ్య ఇచ్చిన ప్రతి హామీ అమలు చేశాం.. బిఆర్ఎస్ లాగా డబుల్ బెడ్రూమ్ లాగ పెండింగ్ పెట్టలేదు ,దళితు కు 3 ఎకరాలు అని మోసం చేయలేదు.. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే ఆర్టీసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణం అందిస్తున్నాం.. 500 కి గ్యాస్ అందిస్తున్నాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. ఎన్నికలు కాగానే రేషన్ కార్డులు ఇస్తాం.. నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేస్తున్నాం... ఇందిరమ్మ ఇళ్ల పేరు మీద 5 లక్షలు ఇస్తున్నాం. ఆగస్టు 15 లోపు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తున్నాం. 10 ఏళ్లలో పెన్షన్ రాక ఇబ్బంది పడ్డారు... కొత్త పెన్షన్ లు ఇస్తాం. పెన్షన్ 4000 లకీ పెంచుతాం. వచ్చే వర్ష కాలం పంటకు 500 బోనస్ ఇస్తాం.. బి ఆర్ఎస్ బీజేపీ లకు ఓటు వేసి వృదా చేసుకోవద్దు..ఎలా వేస్తే 5 సంవత్సరాలు ప్రభుత్వం ఎలా పని చేస్తుంది.. పేపర్ -1 లో ఫెయిల్ అయ్యాడు ప్రణవ్ ఓడిపోయాడు , మీకు దమ్ముంటే పేపర్ - 2 ప్రణవ్ నీ గెలిపించాలి.రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం పని చేస్తాం.దేశంలో 30 ఏళ్ల తరువాత బీజేపీ అధికారంలోకి వచ్చింది. అయినా మోడీ ఎక్ బార్ చార్ సౌ అంటున్నాడు.రాజ్యాంగం మార్చి ఎస్సి, ఎస్టీ,బీసీల రిజర్వేషన్లు తీసేసి అంబేద్కర్ విగ్రహాల తీసేసా కుట్ర జరుగుతోంది..ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేందర్ రావు ను గెలిపించండి అన్నారు.

## మాజీ కార్పొరేటర్‌తో సహా మరో ముగ్గురిపై కేసు నమోదు



వరంగల్ (వాయిస్ టుడే ప్రతినిధి) వరంగల్ నగరంలోని అండర్ రైల్వే గేటుకు చెందిన ఓ మాజీ కార్పొరేటర్ తో పాటు మరో ముగ్గురిపై మిల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే వరంగల్ అండర్ రైల్వే గేట్ లోని ఉరుసు గుట్ట సమీపంలో గల సర్వేనెంబర్ 484/ ఎఫ్/ ఏ లో గల లక్కం సురేష్ కు సంబంధించిన 466 గజాల స్థలంలో ఇంటి నిర్మాణం జరుపుతుండగా గత నెల 29న మధ్యాహ్నం అక్రమంగా ప్రవేశించి ఇంటి నిర్మాణ పనులను ఆటంకం చేయడంతో పాటు దౌర్జన్యం చేసి దాడికి పాల్పడ్డ కేసులో బుడిగ చిట్టిబాబు, మినుముల భాస్కర్, మాజీ కార్పొరేటర్ కత్తెరసాల వేణుగోపాల్ తోపాటు పసుల రాజ్ కుమార్ లపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు మిల్స్ కాలనీ సీఐ మల్లయ్య తెలిపారు.

## సీనియర్ బైక్ మెకానిక్ మృతి

### నివాళులు అర్పించిన అల్ టూ-విల్లర్ మెకానిక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యం డి జాఫర్.

వరంగల్ మే 02 (వాయిస్ టుడే ప్రతినిధి) వరంగల్ అండర్ రైల్వే గేట్ పెరుక వాడ కు సీనియర్ బైక్ మెకానిక్ కాంగ్రెస్ నాయకులు కుచన దామోదర్ బుధవారం నాడు అనారోగ్యం చనిపోగా విషయం తెలిసిన తెలంగాణ అల్ టూ- విల్లర్ మెకానిక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యం డి జాఫర్ వారి నివాసం కు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి అయన పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో, రమేష్ శ్రీనివాస్ వజిద్ సలీం,రబ్బానీ,తయ్యాజ్,ఫిరోజ్, సందీప్, కుమార్, ఉపేందర్, నాగరాజు రాము వెంకటరమణ పాల్గొన్నారు



వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
హైదరాబాద్
శుక్రవారం, 3 మే 2024

## కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ముత్తినేని సోమేశ్వర్ రావు



తొర్రూరు, మే 2 వాయిస్ టుడే: కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం అధికార ప్రతినిధిగా పార్టీ సీనియర్ నాయకులు ముత్తినేని సోమేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు ఏఐసీసీ అధికార ప్రతినిధి, టీపీసీసీ మీడియా వ్యవహారాల ఇన్చార్జ్ సుజాత పాల్ నియామక పత్రాన్ని అందజేశారు. సోమేశ్వరరావు 1995లో తొర్రూరు ఎంపీటీసీగా , 1998లో తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా, 2001లో డీసీసీ ఉపాధ్యక్షునిగా, ఉమ్మడి వరంగల్ జిల్లా శిక్షణ తరగతుల చైర్మన్ గా, 2004లో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జిగా , 2005 పీసీసీ సభ్యునిగా పనిచేశారు. ఈ సందర్భంగా ముత్తినేని మాట్లాడుతూ పార్టీ అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వర్తిస్తానని, కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తానని తెలిపారు. నియామకానికి సహకరించిన జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ వరంగల్ పార్లమెంట్ ఇన్చార్జ్ కత్తి వెంకటస్వామి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## అరూరి రమేష్ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి




తొర్రూర్ మే 02 వాయిస్ టూడే: బిజెపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి పిలుపు నిచ్చారు.ఈ రోజు తొర్రూర్ పట్టణం లో స్థానిక అమ్మాపురము క్రాస్ రోడ్డు వద్ద,శివాజీ నగర్ లో స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్ ఏర్పాటు చేయడం జరిగింది.బిజెపి తొర్రూర్ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్నర్ మీటింగ్స్ లో బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు లేగా రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ.,ప్రదాని నరేంద్ర మోడీ నాయకత్వం లో ధేశం అన్ని రంగాల లో అభివృద్ధి సాధిస్తూ ప్రపంచ అగ్ర ధేశాల సరసన నిలిచింది అని తెలియ చేశారు.ధేశం లో ఎక్కడ చూసిన మోడీ–బిజెపి హవా కొనసాగుతుంది అని ఈ సారి తెలంగాణ లో ఖచ్చితం గా పది కి పై గా సీట్లు గెలువ బోతుంది అని,వరంగల్ పార్లమెంట్ లో బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ రెండు లక్షల మెజారిటీ తో విజయం సాధించడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు.రాజ్యాంగం,రిజర్వేషన్ లపై అబద్దాలు విష ప్రచారం చేస్తూ రేవంత్ రెడ్డి దిగ జారుడు రాజకీయాలు,చేస్తున్నారని,తప్పుడు వాగ్దానాల తో,మోస పూరిత హామీల ను ఇచ్చి తెలంగాణ ప్రజల ను మోసం చేసి అధికారం లోకి వచ్చి మళ్ళీ,తప్పుడు ప్రచారం మొదలు పెట్టి మరో సారి ప్రజల ను మోసం చేయాలని చూస్తే తెలంగాణ సమాజం మోస పోదని,విచక్షణ,చైతన్య వంతులైన తెలంగాణ ప్రజలు రేవంత్ కు కర్రు కాల్చి వాత పెట్టి చిత్తు,చిత్తు గా ఓడించి సరియైన గుణ పాఠం చెబుతారని తెలియ చేశారు.ఈసమావేశం లో బిజెపి పాలకుర్తి నియోజక వర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్,జిల్లా నాయకులు సాయిని ఝాన్సీ,బొచ్చు సురేష్, అలిసేరి రవిబాబు, కస్తూరి.పులేందర్, మోడపల్లి.సోమన్న, మంగళపల్లి.యాకయ్య,పైండ్ల.రాజేష్,చలువాది.సత్యనారాయణ,కొండ.యాకన్నగౌడ్,గుండా.సురేష్ ,కె.సురేష్,వినయ్,శర్మ,రాజకుమార్,హరీష్,శ్రీనివాస్,చారి,గట్ల.భరత్,కాగు.నవీన్,,గంధం.రాజు,నూకల.నవీన్,శివసాయి,సందీప్,శివ,రాంబాబు,విష్ణు పాల్గొన్నారు.



## బిఎస్ పి పార్టీ పంజా కల్పన ఏనుగు గుర్తు ప్రచారం

తొర్రూర్ మే 02 వాయిస్ టూడే: స్టేషన్ ఘన్ పూర్ లో గురువారం బిఎస్ పి అభ్యర్థి ఐన పంజా కల్పన పార్లమెంట్ ఎన్నికల లో భాగం గా స్టేషన్ ఘనపూర్ లో ముమ్మర ప్రచారాన్ని చేయడం జరిగింది.పి కల్పన కు ప్రచారం లో ఘన పూర్ ప్రజలు ఘన స్వాగతం పలికి బ్రహ్మ రథం పట్టారు.ఈ సందర్భం గా కల్పన మాట్లాడుతూ.,త్వర లో జరిగే వరంగల్ పార్లమెంట్ ఎన్నికల లో బిఎస్ పి పార్టీ గుర్తు అయిన ఏనుగు గుర్తుపై మీ అమూల్యమైన ఓట్లు వేసి నన్ను దీవించి ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపాలని కోరారు.

## బిజెపి నుంచి బిఆర్ఎస్లోకి చేరిక



వాయిస్ టుడే మే 2 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండల్ విలేజ్ పాములపర్తి లో ఎంపీపీ పాండు గౌడ్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ కండువా కప్పుకోవడం జరిగింది. ఇంతకుముందు బిజెపిలో పనిచేసి అందులో పార్టీ గురించే మాట్లాడుకుంటారు కని పని జరగదు అని చెప్పారు ఇంతకుముందు గత 9 సంవత్సరాలు బి ఆర్ ఎస్ పార్టీ చాలా చేసింది అని తెలుసుకొని ఇప్పుడు కెసిఆర్ ని గెలిపిస్తే ఇంకా చాలా చేస్తాడని షర్ధని మహేష్. అనిల్ చెప్పడం జరిగింది.

# పెరిక కులస్తుల మద్దతు.. కాంగ్రెస్ పార్టీకే

**కడియం కావ్యని అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలిపించాలి**

**-కాంగ్రెస్ తోనే ప్రజా పాలన..**

**-రిజర్వేషన్లు ఎత్తివేయడానికే 400 సీట్లు బిజెపి ఎత్తుగడ.**

**-నిజమైన లౌకికవాదం కాంగ్రెస్ లోనే ఉంది.**

**తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య**



వరంగల్ మే 02 (వాయిస్ టుడే ప్రతినిధి) వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి అని పెరిక కుల కార్పొరేషన్ సాధకులు తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. బుధవారం తూర్పు నియోజకవర్గంలో పెరిక కులం ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయ సంకల్ప యాత్ర–2లో భాగంగా తను జిల్లా కేంద్రానికినికి విచ్చేసినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన100 రోజుల్లోనే పెరిక కుల 7 దశాబ్దాల కలని పెరిక(పురగిరి క్షత్రియ) కుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి పెరిక కులస్తులకు ఆత్మ బంధువు అయిందని ఇప్పుడు పెరిక కులస్తులు ముక్త కంఠంతో కాంగ్రెస్ పార్టీ వరంగల్ %వీూ% అభ్యర్థి కడియం కావ్య గారికి ఓటు వేసి కాంగ్రెస్ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైంది అన్నారు. కాంగ్రెస్ తోనే ప్రజా పాలన జరుగుతుందని, బిజేపి వల్లే దేశం లో మత గర్షణలు జరుగుతున్నాయని ఆరోపించారు. రిజర్వేషన్లు ఎత్తివేయడానికే 400 సీట్లు బిజెపి ఎత్తుగడ అని, కాంగ్రెస్ పాలనపై అబద్ధపు ప్రచారం చేయటం బీజేపీకి, బిఆర్ ఎస్ కి పనిగా మారిందని అయన ఆరోపించారు. నిజమైన లౌకికవాదం కాంగ్రెస్ లోనే ఉందనీ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉచిత విద్యుత్ ఇచ్చింది. వంద రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్ని చేస్తే ఇంకా మిగిలిన రోజుల్లో ఇంకా ఎన్ని చేస్తుందోనని అన్నారు. 10 సంవత్సరాలు ఏం చేసిందని అని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఘాటుగా విమర్శించారు. లక్షల కోట్ల అప్పులు తప్ప ఏమీ లేవని అన్నారు. వికలాంగులు, రైతులు ఆత్మహత్యలు చేసుకున్నార అని అన్నారు.

కెసిఆర్ 10 సంవత్సరాలు తెలంగాణ ఏమి చేయలేదని తన కూతురు లిక్కర్ కేసులో అరెస్ట్ అయిందనీ రేపు మాపో నీ కొడుకు ఫోన్ టాపింగ్ కేసులో, డ్రగ్స్ కేసు లో అరెస్టు అవుతాడని గాటుగా కేసీఆర్ ను విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్నది ప్రజా పాలన అని అన్నారు. బిజెపికి అమ్ముడు పోయావని కెసిఆర్ ని ఘాటుగా విమర్శించారు. బిఆర్ఎస్ అంటే బిజెపి...అని బిజెపి అంటే బీఆర్ఎస్ అని రెండు ఒకటే అన్నారు. బిజెపి వాళ్ళ అభివృద్ధి పేరుతో కాకుండా మతం ప్రాతిపదికన ఓట్లు అడుగుతున్నారని అన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రజలని మోసం చేస్తుంది అని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో కడియం కావ్య ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మొదటిసారిగా వరంగల్ నగరానికి తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య రావడంతో వరంగల్ జిల్లా పెరకకుల సంగం ఉపాధ్యక్షులు వరంగల్ ఈస్ట్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బెడద వీరన్న ఆధ్వర్యంలో పెరిక సంఘం నాయకులు అయన కు ఘన స్వాగతం పలికినారు. ఈ సందర్భంగా ,పెరిక సంఘం నాయకులు అయన ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ , పెరిక కుల కార్పొరేషన్ సాధన సమితి కోట మల్లికార్జునరావు పెరిక కుల సంఘం జిల్లా సమన్వయకర్త కిసాన్ సెల్ ఖిలా వరంగల్ మండల్ అధ్యక్షులుఎసిరెడ్డి ప్రభాకర్ వ్యవసాయ కమిటీ మాజీ డైరెక్టర్ బిల్లా రాంబాబు కాంగ్రెస్ నాయకులు వడ్డే కోటేశ్వర్ వనపర్తి శ్రీనివాస్ మేగని నరేష్, గడ్డం రాజు బొలుగొడ్డు రఘు పెరుకుల కోఆర్డినేటర్ అచ్చ సంపత్ అచ్చ కార్తిక్ గురుదక్షిణ స్వచ్ఛంద సంస్థ పెరకకుల మహిళా నాయకురాలు దిడ్డి ధనలక్ష్మితదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఏర్పాట్లు పూర్తి

### - జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్



కామారెడ్డి బ్యూరో మే 2 వాయిస్ టుడే:ఐ ఎన్నికల విధులు, ఇతర అత్యవసర విధులు నిర్వహిస్తున్న 4,546 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకొనుటకు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ లను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జుక్కల్ నియోజక వర్గంలో 1,081, ఎల్లారెడ్డి లో 1,298, కామారెడ్డి నియోజక వాసర్గంలో 2,167 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోనున్నారని ఇందుకోసం జుక్కల్ నియోజక వర్గానికి సంబంధించి మద్నూర్ తహసీల్దార్ కార్యాలయంలో, ఎల్లారెడ్డి నియోజక వర్గానికి సంబంధించి ఎల్లారెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో, కామారెడ్డి నియోజక వర్గానికి సంబంధించి రెవిన్యూ డివిజల్ కార్యాలయంలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. పోస్టల్ బ్యాలట్ పొందిన ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, పొలిసు శాఖ అధికారులు ఈ నెల 4,5 తేదీలలో ఆయా నియోజక వర్గాలందు కార్యాలయ పనివేళలందు పోస్టల్ బ్యాలట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా ఇతర పోలింగ్ సిబ్బంది అనగా ఓపిఒ లు ఈ నెల 6,7 తేదీలలో ఆయా నియోజక వర్గాలలో ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలకు వెళ్లునప్పుడు తమ వెంట ఎన్నికల కమీషన్ నిర్దేశించిన ఫోటో ఐ.డి. ప్రూఫ్, ఎన్నికల విధి కేటాయింపు ఉత్తర్వు ప్రతిని తప్పనిసరిగా తీసుకెళ్లాలని కలెక్టర్ తెలిపారు.



## ఇండియా కూటమి నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి రఘు వీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

### - మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

కోదాడ /నడిగూడెం :మే 2(వాయిస్ టుడే ప్రతినిధి) ఇండియా కూటమి నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని గెలుపును కాంక్షిస్తూ సూర్యాపేట జిల్లా, నడిగూడెం మండల ,కేంద్రంలో రోడ్ షో కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మేనేపల్లి చందర్రావు లు మాట్లాడుతూ పార్లమెంటు చరిత్రలో నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని , దేశంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు., దేశం, రాష్ట్రం, కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి చెందిందని, కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని , కాబోయే దేశ ప్రధాని రాహుల్ గాంధీఅని, వారన్నారు. మే 13న జరుగు పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ను ,బిజెపిని తుక్కుతుక్కుగా ఓడించాలని పిలుపునిచ్చారు. అమలు గాని వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన కేసీఆర్ కు ప్రజలు బుద్ధి చెప్పారని, అదేవిధంగా ఏ ఒక్క వాగ్దానం అమలు చేయని కేంద్రంలో ఉన్న మోడీకి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో .కాంగ్రెస్ జిల్లా, నియోజకవర్గ ,మండల నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి, పాండురంగారావు, సాముల శివారెడ్డి, బూత్కూరు వెంకటరెడ్డి , జడ్పిటిసి సభ్యురాలు బాణాల కవిత నాగరాజు, ప్రభాకర్ రెడ్డి, వినయ్ వర్ధన్, అలవాల రామారావు, ఏపూరి సుధీర్, దున్న శ్రీను,గుండు శ్రీను, పందిరి వెంకటరెడ్డి, రమేష్ ప్రసాద్, కిన్నెర నాగయ్య, యుగంధర్ రెడ్డి ,సిపిఎం నాయకులు బుర్రిశ్రీరాములు, బెల్లంకొండ సత్యనారాయణ, గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు ఆంజనేయులు, కోరట్లశ్రీను, డివైఎఫ్ఐ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కాసాన్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్ర పరిశ్రమలో చిరస్థాయిగా నిలిచేలా శర పంజరం

తొర్రూరు, మే 2 వాయిస్ టుడే : చిత్ర పరిశ్రమలో చిరస్థాయిగా నిలిచేలా 'శరపంజరం' చిత్రం రూపొందిందని, ఈ చిత్రానికి వచ్చిన ఆదరణ మరువలేనిదని చిత్ర కథానాయకుడు, దర్శకులు గట్టు నవీన్ కుమార్ కోరారు. గట్టు నవీన్ కుమార్ కథానాయకుడిగా స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం శరపంజరం. లయ కథానాయిక. జబర్దస్త్ వెంకీ, జీవన్, రాజమౌళి , ఆనంద్ భారతి, వరంగల్ బాష , మేరుగు మల్లేశం, అలువాల సోమయ్య ప్రధాన పాత్రలు పోషించారు. టి తిరుపతి రెడ్డి నిర్మాత, మల్లిక్ ఎం వీ కే స్వరాలు సమకూర్చారు.

ఈ చిత్రం రెండు వారాల నుంచి విజయవంతంగా ఆయా థియేటర్లలో ప్రదర్శితమవుతున్న తరుణంలో గురువారం డివిజన్ కేంద్రంలోని ఏషియన్ రామకృష్ణ థియేటర్లో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ చిత్రానికి గొప్ప విజయాన్ని అందించిన ప్రేక్షకులకు దర్శకులు నవీన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు నవీన్ మాట్లాడుతూ.. ఇటీవల విడుదలై విజయవంతంగా ప్రదర్శితమవుతున్న శరపంజరం చిత్రం అంచనాలకు మించి ఆడుతుందని, ప్రేక్షకుల ఆదరణను పొందిందని తెలిపారు. ఈ చిత్రాన్ని చూసిన ప్రేక్షకులు ఉద్వేగంతో బయటకు వస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణలోని గంగిరెద్దుల వారి జీవనం, జోగిని వ్యవస్థల ఆధార భూతంగా చిత్రం రూపొందిందని, యదార్థ సంఘటనలను ఆధారంగా చేసుకున్న చిత్రమని పేర్కొన్నారు.నటీనటులు సాంకేతిక నిపుణులు మంచి పనితీరు కనబరిచారన్నారు. 90 శాతం



సినిమాను తొర్రూరు పరిసర ప్రాంతాల్లోనే చిత్రీకరించామని, స్థానికుల నుంచి గొప్ప సహకారం అందిందని తెలిపారు. ఇది పూర్తిగా జీరో బడ్జెట్ చిత్రమని, ఈ సినిమాలో పేరు మోసిన నటులు ఎలాంటి పారితోషికం ఆశించకుండా పనిచేశారని, వారి సహకారం మరువలేనిదన్నారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రానికి మంచి స్పందన వస్తుందని, జీరో బడ్జెట్ లో ఇంత నాణ్యమైన సినిమా ఎలా తీశారని అనేకమంది అడుగుతున్నారని తెలిపారు. డబ్బు ఖర్చు పెడితేనే రిచ్ నెస్ రాదని, అది మన ఆలోచనల్లో ఉండాలన్నారు. జీరో బడ్జెట్ తో, స్థానిక నటీనటులతో తెరకెక్కించిన ఈ చిత్రాన్ని అందరూ థియేటర్లకు వెళ్లి చూసి అఖండ విజయాన్ని అందించారని తెలిపారు. ఈ చిత్రాన్ని రెండు వారాలపాటు విజయవంతంగా ప్రదర్శించడంలో కీలకపాత్ర పోషించిన ఏషియన్ మాల్ అధినేతలు సునీల్ నారంగ్, సీఓ వరుణ్ మల్హోత్రా , భరత్ నారంగ్, మోహన్ రెడ్డి, రాంబాబు, తొర్రూరు ఏషియన్ రామకృష్ణ థియేటర్ మేనేజర్ సయ్యద్ పాషా, ప్రొప్రైటర్ మోహన్ రెడ్డి లకు నవీన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ లయ, జబర్దస్త్ వెంకీ, రాజమౌళి, జీవన్, నటులు మేరుగు మల్లేశం గౌడ్, అలువాల సోమయ్య, కెమెరామెన్ మస్తాన్ సిరిపాటి, మ్యాజిక్ కళ్యాణ్ , పెద్ద వంగర వాసవి క్లబ్ అధ్యక్షుడు మాలె మోహన్ రావు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.

# నిష్పక్షపాతంగా కమీషనర్ నితేష్ వ్యాస్

**అదనపు బ్యాలెట్ యూనిట్ల ఎఫ్.ఎల్.సి, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలి**

**వంద శాతం ప్రతి ఓటరుకు ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేయాలి**

**పోలింగ్ సిబ్బందికి అవసరమైన మౌళిక వసతులు కల్పించాలి**

**డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా పక్కా నిఘా ఏర్పాటు**

**సి విజల్ యాప్ ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలి**



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే 2) లోక్ సభ ఎన్నికల పోలింగ్ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్. లోక్ సభ ఎన్నికల విధులను ప్రతి ఒక్కరు నిష్పక్షపాతంగా నిర్వహించాలని, పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థిని ఒకే తరహాలో చూడాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. గురువారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసిపాల్గొనగా, ఐ డి ఓ సి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా , ఎస్పీ రోహిత్ రాజ్ , వ్యయ పరిశీలకులు రామ్ కుమార్ గోపాల్ ఐ ఆర్ ఎస్ లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.

సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అందరినీ సమానంగా చూడాలని ఎవరి పట్ల పక్షపాతంతో వ్యవహరించడం చేయవద్దని తెలిపారు. ఎన్నికల విధులు భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా జరగాలని, ఎక్కడా ఏచిన్న పొరపాటు రాకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోటీలో ఎక్కువ మంది అభ్యర్థులు ఉన్న నియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్ యూనిట్లు చేరుకున్నాయని, ఈవిఎం బ్యాలెట్ యూనిట్ల ఎఫ్.ఎల్.సి, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని, హెూమ్ ఓటింగ్ ప్రక్రియను నిబంధనల ప్రకారం మే 8 నాటికి పూర్తి చేయాలని, హెూమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలను పోటీలో ఉన్న అభ్యర్థులకు తెలియజేయాలని ఆయన సూచించారు. లోక్ సభ ఎన్నికల పోలింగ్ కంటే ముందుగానే వంద శాతం ఓటర్ సమాచార స్లిప్పులు ప్రతి ఒక్క ఓటర్ కు అందేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రం లొకేషన్ ఓటర్లకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ కేంద్రం వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఆహారం, ఇతర వసతులు కల్పించాలని అన్నారు. సకాలంలో పోలింగ్ ప్రారంభం కావాలని, పోలింగ్ కంటే ముందు మాక్ పోల్ నిర్వహించాలని, పోలింగ్ సిబ్బందికి పూర్తి స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సెక్టార్ అధికారులు విజయవంతంగా పోలింగ్ నిర్వహించడంలో కీలక పాత్ర పోషించాలని, ఈవీఎం యంత్రాలు పనిచేయని పక్షంలో నూతన ఈవిఎం యంత్రం ఏర్పాటు చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలపై సెక్టార్ అధికారులకు పూర్తిస్థాయిలో శిక్షణ అందజేయాలని తెలిపారు. పోలింగ్ రోజున జిల్లా కేంద్రాలలో నిపుణులైన అధికారులచే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ తేది దగ్గరపడుతున్న సమయంలో డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, సి విజిల్ యాప్ వినియోగంపై ప్రజలు విశిష్ట ప్రచారం కల్పించాలని, పోలింగ్ శాతం పెరిగే విధంగా ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.

సైలెన్స్ పీరియడ్ లో ఎటువంటి డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలన్స్, వీడియో సర్వేలెన్స్, అకౌంటింగ్ బృందాలు, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ డబ్బు, మద్యం పంపిణీ కాకుండా చూడాలని అన్నారు. లోక్ సభ ఎన్నికలు సజావుగా నిర్వహించాలని, పోలింగ్ నిర్వహణ పట్ల సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారాలు జరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న, చిన్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు అధిగమిస్తూ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక ఆలా మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 71శాతం ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, మిగిలిన ఓటర్లకు సైతం పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లా కు కొత్తగా కేటాయించిన1700 బ్యాలెట్ యూనిట్లను రెండు రోజుల్లో రాండిమైజేషన్ పూర్తి చేసి అన్ని నియోజకవర్గాలకు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం లేకుండా అప్రమత్తంగా ఉంటూ తనిఖీలు చేపట్టామని అన్నారు. సి విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, జిల్లాలోపారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాటు చేశామని, ఈవీఎం యంత్రాల తరలింపు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం ఉండకుండా నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నామని, అక్రమ డబ్బు, మద్యం పంపిణీ కాకుండా గట్టి వ్యవస్థ ఏర్పాటు చేశామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం వ్యయ పరిశీలకులు రామ్ కుమార్ గోపాల్ ఐ ఆర్ ఎస్ మాట్లాడుతూ అన్ని చెక్పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని నిశితంగా పరిశీలన చేపట్టాలని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు జిపిఎస్ ట్రాకింగ్ ద్వారా నిరంతరంగా నిఘా ఏర్పాటు చేయాలని, ఎం సి సి లో ఎఫ్ ఎస్ టి, వి ఎస్ టి లో మోడల్ కండక్ట్ కోడ్ ఉల్లంఘించిన వారిపై తీసుకున్న చర్యలను నివేదికలను సమర్పించాలని ఆయన తెలిపారు.ఎటువంటి సంఘటననైనా సీసీ కెమెరాలు ద్వారా పరిశీలన చేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా డబ్బు మద్యం తదితర వస్తువులు పట్టుబడిన సందర్భంలో వీడియో రికార్డింగ్ తప్పనిసరిగా రికార్డు చెయ్యాలని ఆయన తెలిపారు. రాజకీయ పార్టీలు మీటింగ్స్, బ్యానర్లు మొదలైన సామాగ్రిపై వీడియో సర్వే లైన్స్ టీం రికార్డు చేపట్టాలని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో ఏ ఆర్ ఓ లు ప్రతిక్ జైన్, వేణుగోపాల్, మధు, దామోదర్ రావు, కాశయ్య, ఎలక్షన్ సూపరింటెంట్ ధారా ప్రసాద్ , డి సి ఓ ఖుర్షిత్, తదితరులు పాల్గొన్నారు.

## పాములపర్తి గ్రామంలో బీజేపీ గడపగడప ప్రచారం జోరు



వాయిస్ టుడే మే 2 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కూక్ మండల పాములపర్తి గ్రామం లో బిజెపి మండల అధ్యక్షుడు సాయి రెడ్డి రామ్ రెడ్డి, ఉప అధ్యక్షుడు తాడూరి మహేష్ గౌడ్, మాజీ అధ్యక్షుడు రమేష్ గుప్తా,ఆధ్వర్యంలో బిజెపి గడపగడప ప్రచారం చేయడం జరిగింది.మెదక్ పార్లమెంట్ ఎలక్షన్ లో భాగంగా నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రి కావడం కోసం మరియు గత 10 సంవత్సరాలలో నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల వివరిస్తూ ప్రచారం చేయడం జరిగింది మెదక్ ఎంపీ అభ్యర్థి ఉద్యమ నేత రఘునందన్ రావు చేసిన సేవలు వివరిస్తూ మీ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించలని గడప గడప ప్రచారం జోరుగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సోషల్ మీడియా కన్వీనర్మోర్సు కిషోర్ రెడ్డి, సీనియర్ నాయకులు బోయిని కుమార్, కుంట సత్యం, మహేందర్, గోపాల్, పాములపర్తి బూత్ అధ్యక్షులుకే టీ ల్ ఆర్ రాజు లెక్కల సురేష్ బీసీ మోక్ష అధ్యక్షుడు శ్రీనివాస్ వివిధ గ్రామాల అధ్యక్షులు, భూత్ అధ్యక్షులు బీజేపీ కార్యకర్తలుఅధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## ఆదాయ పన్నుపై అవగాహన కల్పించిన సీఏ కె సాయినాథ్

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి మే 2 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఉదయం బీకాం విద్యార్థులకు ఆదాయపు పన్నుపై విస్తరణ ఉపన్యాసం నిర్వహించారు. కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కాంపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఇన్చార్జి ప్రిన్సిపల్ పి. శ్రీలత తెలిపారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ కే సాయినాథ్ అండ్ కో సీఏ హాజరై ఆదాయ పన్నుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సమాజంలోని వివిధ వర్గాలకు సంబంధించి ఆదాయానికి అనుగుణంగా పన్నులు ఏ విధంగా కట్టవలసి ఉంటుందో వివరించారు. ఆదాయపు పన్ను చట్టం 1961 గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా బీకాం విద్యార్థులు కామర్స్ సంబంధిత అంశాలు, పన్నులు తదితర విషయాలపై సవివరంగా అవగాహన కలిగి ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ పి. శ్రీలత, కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కాంపల్లి శంకర్, అధ్యాపకులు పైడాకుల రవి, ఓ కిషన్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉచిత కరాటే శిక్షణ ప్రతి విద్యార్థికి అవసరం

### జిద్దిపేట జిల్లా కరాటే అధ్యక్షుడు రాచకొండ ఆంజనేయులు

వాయిస్ టుడే మే 2( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) జగదేవపూర్ యువజన క్రీడా సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వేసవి కరాటే శిక్షణ శిబిరం ప్రారంభించడం జరిగింది అని గురువారం నాడు సిద్దిపేట జిల్లా కరాటే అధ్యక్షుడు రాచకొండ ఆంజనేయులు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగదేవపూర్ మండల కేంద్రంలో ని బీఎస్ ఎన్ నెల్ ప్రాంగణంలో యూత్ మరియు స్పోర్ట్స్ ఆధ్వర్యంలో వేసవి కరాటే శిక్షణ శిబిరంచడం జరిగింది అని తెలిపారు. కరాటే శిక్షణ మే 2 నుండి మే 31 వరకు ప్రతిరోజు ఉదయం 6 నుండి 8 గంటల వరకు శిక్షణ ఇవ్వబడుతుంది అని తెలిపారు .ఈ యొక్క ఉచిత శిక్షణ శిబిరాన్ని జగదేవపూర్ మండల మరియు పరిసర ప్రాంతాల గ్రామ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు. ఈ శిబిరంలో 14 సంవత్సరాల లోపు బాల బాలికలు పాల్గొనవచ్చు అని అన్నారు. శిక్షణ ప్రతి విద్యార్థికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది కాబట్టి తల్లిదండ్రులు విద్యార్థులను శిక్షణకు పంపించి ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా కుటుంబీకుల ఇంటింటి ప్రచారం

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి మే 2 2024 (వాయిస్ టుడే) : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి సత్తాచాటాలని బీఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కుటుంబ సభ్యులు గురువారం బెల్లంపల్లి పట్టణంలోని, బూడిద గడ్డ బస్తీ,కన్నలబస్తీ లలో మహిళల ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

# ఓటమి భయంతోనే పాలమూరులో కాంగ్రెస్ నీచ రాజకీయాలు

## బీఆర్ఎస్ ,కాంగ్రెస్ నాయకులపై డికె అరుణ ఫైర్

మక్తల్, మే02 వాయిస్ టుడే ప్రతినిధి: ఓటమి భయంతోనే పాలమూరు కాంగ్రెస్ నాయకులు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు పాలమూరు పార్లమెంటు బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణమ్మ అన్నారు. పాలమూరుపై కల్వకుర్తి నేతలు కక్ష కట్టారని అందుకే ఢి లిమిటేషన్ లో భాగంగా గద్వాల, అలంపూర్ ను పాలమూరు నుండి తప్పించి నాగర్ కర్నూల్ లో కలిపారని అన్నారు .నాడు జైపాల్ రెడ్డి నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు కు చేసింది ఏమీ లేదని ఆమె అన్నారు. మక్తల్ నియోజకవర్గానికి రేవంత్ రెడ్డి ఏనాడైనా వచ్చాడా?ఈ ప్రాం అభివృద్ధి గురించి ఎన్నడైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. ఒక ఆడబిడ్డగా కాంగ్రెస్ పార్టీలో తనకు టికెట్ ఇవ్వకపోయినా ఇండిపెండెంట్ గా పోటీ ఎమ్మెల్యే గా గెలిచి పోరాడి నెట్టెంపాడు ,కల్వకుర్తి ప్రాజెక్టులను సాధించానని అన్నారు .పాలమూరు పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ ఓటమి తప్పదని గుర్తించిన ముఖ్యమంత్రి కాంగ్రెస్ నాయకులు ఒక ఆడబిడ్డ అని కూడా చూడకుండా నోటికొచ్చినట్లు తూలనాడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మేకప్ రాని, సారా రాణి అంటూ సోషల్ మీడియాలో అసభ్య పదజాలాలు ఉపయోగిస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని మీకు అమ్మ, ఆలీ ,చెల్లి లేరా అని ప్రశ్నించారు .అమ్మ ,ఆలీ, చెల్లి ఉన్న వాడెవడైనా ఒక ఆడబిడ్డను దుర్భాషలాడతారా? ఇలాంటి వారికి మహిళలంతా ఓటుతో బుద్ధి చెప్పాలని డీకే అరుణమ్మ మహిళలకు విజ్ఞప్తి చేశారు. మహాబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద మాజీ ఎంపిపి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో ఆమె మాట్లాడుతూ



ముఖ్యమంత్రి రేవంత్ అండ్ కో పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలో మా కుటుంబం పై ఈ కల్వకుర్థోళ్ళు కక్ష కట్టారని ఫైర్ అయ్యారు. ఆనాడు జైపాల్ రెడ్డి మొదలు.. ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ వరకు నన్ను నా కుటుంబాన్ని అనగదొక్కలని కుట్రలు పన్నుతున్నారని ఫైర్ అయ్యారు. ఆరోజు జైపాల్ రెడ్డి నాకు టికెట్ రాకుండా చేసారని మండి పడ్డారు. అంతేకాదు మా తండ్రి చిట్టెం నర్సిరెడ్డి కి, అక్కడ నాకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి జైపాలిరెడ్డి ఓర్వలేక పోయడానికి అన్నారు. అ కోపంతోనే మహాభాబ్ నగర్ పార్లమెంట్ లో ఉన్న అలంపూర్, గద్వాలను మహబూబ్ నగర్ లోంచి నగర్ కర్నూల్ పార్లమెంట్ లో కలిపారని గుర్తు చేసారు. పాలమూరుకు అరుణమ్మ ఏం చేసిందని అడిగే... ఈ దద్దమ్మలు ఆ రోజు ఎక్కడున్నారో చెప్పాలన్నారు. అరుణమ్మను రాజకీయంగా ఎదురుకోలేక రేవంత్ రెడ్డి వెనకనుంచి వ్యక్తిగతంగా దాడి చేస్తున్నారన్నారు .

పనిగట్టుకొని నాపై సోషల్ మీడియాలో వ్యక్తిగతంగా అవమాన పరిచెలా పోస్టులు పెట్టిస్తూ, నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన చేతగానోడు. ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతగాక నా మీద ఏడుస్తున్నడని అన్నారు.

ఇక్కడ అరుణమ్మ ఏం చేసిందో మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరికి తెలవదా ఎమ్మెల్యే గారు ఓసారి మీ ముఖ్యమంత్రి కి చెప్పవా అని అన్నారు.గెలిచినా ఓడినా ఇక్కడే ఉంటా,ఇప్పుడున్న నాయకులు ఆరోజు ఎక్కడున్నారని ఆమె ప్రశ్నించారు. ఇప్పుడున్న కాంగ్రెస్, బిఆరెస్ అభ్యర్థులలో ఎవ్వరు గెలిచిన తర్వాత జిల్లా వైపు కూడా కన్నెత్తి చూడరని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గానికి ఏం చేశాడో చెప్పాలని డికె అరుణమ్మ డిమాండ్ చేశారు. దేశంలో మోదీ మీనియాకొనసాగుతోందనీ ప్రపంచమంతా మోదీ మోదీ అంటుంది... ఈ ఎన్నికలో మూడోసారి మోడీ ప్రధాని కావడానికి జరుగుతున్న ఎన్నికలని అన్నారు.నరేంద్ర మోడీ లాంటి నాయకుడిని ఇప్పటివరకు భారతదేశం చూడలేదని అన్నారు. అరుణమ్మ హామీ – మోదీ గ్యారంటీ నన్ను నమ్మి గెలిపిస్తే అందరికి రేషన్ కార్డులు ఇప్పిస్తా,ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద నిరుపేద వారికి ఇళ్ళు ఇస్తామన్నారు. 500 ఏళ్ల గుడిసెలో ఉన్న రామున్ని ఇంట్లోకి (గుడిలోకి)పంపించిన ఘనుడు నరేంద్రుడు అని డికె అరుణమ్మ పేర్కొన్నారు.కానీ కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయలేక ఓట్లకోసం కుల మతాలకు చిచ్చు పెడుతున్నారని అన్నారు. పాలమూరు ప్రగతి కోసం సహకరించాల్మ కమలం గుర్తుకు ఓటు వేసి మూడవ సారి నరేంద్ర మోదీ ప్రధానమంత్రి కావడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని డికె అరుణమ్మ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మక్తల్ అసెంబ్లీ కన్వీనర్ కర్ని స్వామి, మున్సిపల్ చైర్ పర్సన్ బాల్చేడ్ పవని మల్లికార్జున్ ,వైస్ చైర్పర్సన్ బి.అఖిల రాజశేఖర్ రెడ్డి ,మున్సిపల్ కౌన్సిలర్లు చీరాల సత్యనారాయణ ,కర్ని లక్ష్మీ స్వామి ,ఈసారి కౌసల్య నాగప్ప ,బిజెపి నాయకులు దేవరింటి నరసింహారెడ్డి,కె.సోమశేఖర్ గౌడ్ , జి. బలరాం రెడ్డి ,బాల్చేడ్ మల్లికార్జున్ ,బి. రాజశేఖర్ రెడ్డి, చిట్యాల లక్ష్మణ్, దాదనపల్లి ప్రతాపరెడ్డి,మంజునాథ్, రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
శుక్రవారం, 3 మే 2024



## ఒకటో వార్డులో విస్తృతంగా ప్రచారం

రాయికల్ 02మే(వాయిస్ టుడే) రాయికల్ పట్టణంలోని ఒకటో వార్డులో కాంగ్రెస్ శ్రేణులు ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపించాలని విస్తృత ప్రచార నిర్వహించారు ఇంటింటికి తిరుగుతూ 100 రోజుల్లో ప్రభుత్వం చేసిన సేవలను వివరిస్తూ రానున్న కాలంలో ప్రజలకు జరిగే మేలు గురించి అవగాహన కల్పించి ప్రజా నాయకుడైన జీవన్ రెడ్డిని ఎంపీగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు కాటిపల్లి గంగారెడ్డి, దాసరి గంగాధర్, మహమ్మద్ షాకిర్, బొమ్మ కంటి నవీన్ పాల్గొన్నారు



## సమాజం కోసం తపించిన మహనీయుడు , విద్యాదాత, స్ఫూర్తి ప్రదాత రాజ బహద్దూర్ వెంకటరాంరెడ్డి

### బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి

కరీంనగర్ టౌన్, మే 02 ( వాయిస్ టుడే): సమాజం కోసం తపించిన మహనీయుడు, విద్యాదాత, స్ఫూర్తి ప్రదాత రాజబహద్దూర్ వెంకటరాంరెడ్డి అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు . రాజా బహుదూర్ వెంకటరామరెడ్డి 71 వర్ధంతి సందర్భంగా ఆర్బివిఆర్ఆర్ కూడలిలో జరిగిన వర్ధంతి వేడుకల్లో గంగాడి కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజంలో మెరుగైన మార్పు సాధ్యమని, సొంత నిధులతో విద్యా సంస్థలు నెలకొల్పి ఎందరికో విద్యాప్రదాతగా నిలిచిన మహానుభావుడు రాజబహద్దూర్ వెంకటరాంరెడ్డి అని అన్నారు. జీవితాంతం పేదల అభ్యున్నతి కోసం పాటుపడిన నిరాడంబర వ్యక్తి, ఈ తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. హైదరాబాద్‌లో శాంతి సామరస్యాన్ని పెంపొందించిన గొప్ప అధికారిగా వెంకటరాంరెడ్డికి పేరుందని, ఆయన కృషి మరవలేనిదన్నారు. హైదరాబాద్ లో రెడ్డి హాస్టల్ ఏర్పాటు చేసి విద్య కోసం వచ్చిన ఎంతోమందికి ఆశ్రయం కల్పించారన్నారు . నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటంలో నాయకత్వం వహించిన చాలామంది, రెడ్డి హాస్టల్ లో ఉండి విద్యను అభ్యసించిన వారేన్నారు. సాయుధ పోరాట నాయకుడు రావి నారాయణరెడ్డి నుంచి పూర్వ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు వరకు ఎంతో మంది మహనీయులు రెడ్డి హాస్టల్ లో ఉండి చదువుకున్నారని, వెంకటరాంరెడ్డి సంపాదించిన ప్రతిపైసా పేదల కోసమే వెచ్చించారన్నారు. సంఘసేవకునిగా, విద్యాదాతగా, కులమతాలకు అతీతంగా విశేష సేవలు అందించిన వెంకటరాంరెడ్డి జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ మహనీయుడు రాజబహద్దూర్ వెంకటరాంరెడ్డి చరిత్రను రజాకార్ లు మరుగున పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జెఈఈ మెయిన్ అల్ ఇండియా 27 ర్యాంకు సాధించిన చిగురుమామిడి మండలం లంబాడి పల్లి గ్రామానికి చెందిన సంపత్ రెడ్డి కుమార్తె పింగళి వెన్నెల రెడ్డిని గంగాడి కృష్ణారెడ్డి ఈ సందర్భంగా సన్మానించారు.



## బిజెపికి హటావో దేశ్ కు బచావో

### కాంగ్రెస్ పార్టీలో చేరిన కిషన్ నగర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు.

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

వాయిస్ టుడే/ మే02/షాద్ నగర్ ఫరూఖ్ నగర్ మండలంలోని కిషన్ నగర్ గ్రామ కట్ట వేంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో వివిధ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.. వీరికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మీ గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేల మీ అండగా ఉంటుంది. మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినారు ఆగస్టు 15 లోపు రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందని అన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి మన అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు బాలరాజు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లారెడ్డి రాజకుమార్ శ్రీశైలం కాశీనాథ్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఈటెల కు మద్దతుగా తెలంగాణ మాదిగ దండోరా ప్రచారం



ఎల్ బి నగర్ మే 2(వాయిస్ టుడే) మల్కాజ్ గిరి బిజేపి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ కు మద్దతుగా తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర అధ్యక్షులు అమరారపు తిరుమలేష్ మాదిగ అధ్వర్యంలో ఎల్ బి నగర్ పరిధి లోని సంతోష్ నగర్, ఖర్మన్ ఘట్ ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణకు దిక్సూచిగా నిలిచిన,తెలంగాణ ప్రాంత అభివృద్ధి కీ విశేష కృషి చేసిన గొప్పవ్యక్తి ఈటెల రాజేందర్ అని అన్నారు, నిస్వార్ధంగా రాజకీయం నడిపి ప్రతి పేద వాడి గుండెల్లో ఆదర్శంగా నిలిచిన వ్యక్తి ఈటెల అని ఈ సందర్భంగా వివరించారు. అలాంటి వ్యక్తిని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు నిరంతరం ప్రజా సేవే లక్ష్యంగా పని చేస్తున్న ఈటెల రాజేందర్ ను అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తారని ఆశా భావం వ్యక్తం చేశారు.





# ఉద్యోగాలు కాపాడుకోవడానికి గ్రామపంచాయతీ అధికారుల కొత్త నాటకం

**ఇండ్ల నిర్మాణ సమయంలో గుర్తుకురాని ముప్పై ఫీట్ల రోడ్డు నిబంధనలు**

**రోడ్డు కబ్జా చేసిన కలెక్టర్ క్యాంప్ డ్రైవర్‌పై చర్యలు శూన్యం**

కరీంనగర్ రూరల్, మే 02 ( వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా మరియు కరీంనగర్ రూరల్ మండలం నగునూర్ గ్రామంలో గత పది రోజుల క్రితం గ్రామపంచాయతీ రోడ్డు కబ్జా చేసిన కలెక్టర్ డ్రైవర్ కధనం అని పత్రికలలో ప్రచురణతో అయోమయంలో పడిన గ్రామ పంచాయతీ కార్యదర్శి తప్పును కప్పిపుచ్చుకునేందుకే గతంలో జారీ చేసిన నోటీస్ తలదన్నే రీతిలో మరో కొత్త నోటీస్ కాఫీలను పంపించి ఇబ్బందులకు గురిస్తుంటే అధికారాలు తమ గోడు వినడం లేదంటూ బాధితులు వాపోతున్నారు. నగునూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి మొగులోజు లక్ష్మీ గతంలో ఇల్లు కట్టుకోవడానికి అనుమతులకై దరఖాస్తులు చేయడంతో అప్పుడు ఇరవై ఫీట్ల రోడ్డు, దరఖాస్తు పారంలో ఉన్న విధివిధానాలను అనుసరిస్తూ రెండు సంవత్సరాలలో ఇల్లు కట్టాలని గ్రామపంచాయతీకి చెల్లించిన డి డి, సంబంధిత బిల్డింగ్ ప్లాన్ ఫైల్ పై సంతకం చేసినప్పుడు గుర్తుకురాని ముప్పై ఫీట్ల రోడ్డుపై విధి విధానాలు గ్రామపంచాయతీ రోడ్డు కబ్జాకు గురైందనే విషయంపై మేము అధికారులకు ఫిర్యాదు చేయడంతోనే గుర్తుకు రావడం ఆశ్చర్యంగా ఉందని బాధితులు అంటున్నారు.ఇల్లు నిర్మాణ సమయంలోనే ఇలాంటి నిబంధనలు పాటించాలంటే దానికి అనుగుణంగా చేసుకునే వాళ్ళమని తెలియజేశారు. ఉప్పుల మల్లయ్య అనే వ్యక్తి కబ్జా చెసిన గ్రామపంచాయతీ రోడ్డును రికవరీ చేయకుండా, అతను 2012లో భవన నిర్మాణం చేసి,2016 లో గ్రామపంచాయతీకి ఇంటి పన్నును చెల్లించిన, 2018లో పంచాయతీ కార్యదర్శి 20 ఫీట్ల రోడ్డు మీద ఎలాంటి అభ్యంతరం తెలుపకుండా అక్రమ భవన నిర్మాణానికి అనుమతిని మంజూరు చేయడంలో అంతర్యం అర్ధం కావడం లేదన్నారు. ఈ రోడ్డు ప్రారంభం ముందున్న ఇండ్లను వదిలేసి కేవలం మా మూడు ఇండ్లకు 30 ఫీట్లు రహదారి ఉండాలని గడిచిన 10 సంవత్సరాలకు కార్యదర్శికి గుర్తుకు రావడం,అందరికి వర్తించని గ్రామ పంచాయతి షరతులు కేవలం మాపైనే వేయడంతో రోడ్డు కబ్జా చేసిన వ్యక్తిని కాపాడేందుకు అధికారులు గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు ప్రయత్నాలు చేయడం, తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ఉద్యోగాలను కాపాడుకునేందుకు మాత్రమే అని వివరించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన నోటీసులకు బాధితులు మొగులోజు లక్ష్మి సమాధానం ఇచిన్నట్లు తెలిపారు. కార్యదర్శి దనదాహానికి మేము ఎందుకు బలి కావాలని, ఈ విషయంలో న్యాయం చేయాలని ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు సైతం కార్యదర్శి, అతని బంధువు ఉప్పుల మల్లయ్యకు వంతపాడినట్లుగా రిపోర్ట్స్ ఇచ్చి వెళ్ళారని, సమస్యను డి.పి.ఓ, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగానే ఒక్కసారిగా వారి తప్పులను తుడుచుకునేందుకు కొత్తగా ముప్పై ఫీట్ల రోడ్డు ఉండాలంటూ నోటీసుల డ్రామాలు తెరపైకి తీసుకొచ్చారని, ఇలా భూ కబ్జాదారులకు సపోర్ట్ చేస్తూ, ప్రభుత్వాన్నీ మోసం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని బాధితులు జిల్లా కలెక్టర్ ని వేడుకుంటున్నారు.



## శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలి

### మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి

మందమర్రి మే2 (వాయిస్ టుడే) శాంతియుత వాతావరణం లో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మందమర్రి సీఐ.శశిధర్ రెడ్డి తెలిపారు. గురువారం మందమర్రి పట్టణంలో పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు పోలీస్ వారి నియమ నిబంధనలు సూచనలు పాటిస్తూ శాంతిభద్రతకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకొని పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ ఇన్స్పెక్టర్ రాకేష్ మిశ్రా, మందమర్రి ఎస్.ఐ రాజశేఖర్, కాసిపేట ఎస్.ఐప్రవీణ్ కుమార్, రామకృష్ణాపూర్ ఎస్.ఐ రాజశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజలు స్వచ్ఛమైన నీటిని తాగడానికి అణువుగా స్వచ్ఛమైన నీటి నమూనాలు

### - భూగర్భ జిల్లా శాఖ సహాయ సంచాలకులు సతీష్ యాదవ్

కామారెడ్డి బ్యూరో మే 2 వాయిస్ టుడే: ప్రజలు స్వచ్ఛమైన నీటిని తాగడానికి అనువుగా గ్రామాలలో నీటి నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహిస్తున్నామని భూగర్భ జిల్లా శాఖ సహాయ సంచారకులు సతీష్ యాదవ్ అన్నారు. అందులో భాగంగా పాత రాజంపేట, అడ్లూరు, గర్గుల్, రామారెడ్డి గ్రామాలలో నేషనల్ హైడ్రాలజి ప్రాజెక్టు కింద సంచార నీటి నాణ్యత గల పరీక్షలు నిర్వహించమని అన్నారు.

## 342 కోట్ల విలువగల 1,55,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 235 కోట్లు చెల్లించాం

### - సివిల్ సప్లై అధికారి మల్లికార్జున బాబు



కామారెడ్డి బ్యూరో మే 2 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లా గురువారం నుండి కామారెడ్డి మండలంలోని అడ్లూర్, అడ్లూర్ ఎస్సి కాలనీలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభమైందని, రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవలసిందిగా జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు అన్నారు. గురువారం కామారెడ్డి మండలం అడ్లూర్, ఇస్రోజివాడ లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పౌర సరఫరాల జిల్లా మేనేజర్ నిత్యానందం తో కలిసి పరిశీలించారు. అడ్లూర్ లో కేంద్రాలను ధాన్యం రాసులు వస్తున్నందున కేంద్రాలను ఏర్పాటు చేసి మంచినీరు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లను అందుబాటులో ఉంచామని తెలిపారు. కాగా జిల్లాలో ఇప్పటి వరకు 28,189 మంది రైతుల నుండి 342 కోట్ల విలువగల ఒక లక్ష 55 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 235 కోట్లు చెల్లించామని అన్నారు. ఇదే రోజు గత సంవత్సరం యాసంగిలో 45,483 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 13 కోట్ల 79 లక్షలు చెల్లించామని, గత సంవత్సరంతో పోలిస్తే రికార్డు స్థాయిలో ఒక లక్ష 10 వేల మెట్రిక్ టన్నుల మేర అధికంగా ధాన్యం కొనుగోళ్లు చేశామని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించడంతో పాటు ధాన్యం వచ్చిన వెంటనే తూకం వేసి ట్యాగ్ చేసిన మిల్లులకు తరలిస్తూ వెంటవెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి డబ్బులను రైతుల ఖాతాలో వేస్తున్నామన్నారు. రైతులు కూడా ధాన్యాన్ని ప్యాడి క్లీనర్ ద్వారా శుభ్రపరచి, తాళ్లు లేకుండా , 17 శాతం తేమ మించకుండా నాణ్యతా ప్రమాణాల మేరకు ధాన్యం తెచ్చి మద్దతు ధరను పొందవలసినదిగా సూచించారు. కేంద్రం నిర్వాహకులు కూడా రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన గొనె సంచులు, టార్పాలిన్లు అందించాలన్నారు. . మిల్లర్లు కూడా ఎటువంటి కటింగ్ లు చేయవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గెలుపు కృషి చేయాలి: మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

వాయిస్ టుడే మే 2 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) జగదేవ పూర్: మండలంలో టిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితులు లేరని పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్ పార్టీ అని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి అన్నారు. గురువారం మండలం లోని పలుగు గడ్డ గ్రామానికి చెందిన గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్టల ఎల్లెష్ తో పాటు పలువురు 30 బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి నీళ్ల మధు ముదిరాజ్ గెలుపుకు ప్రతి ఒక్కరు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేందర్ రెడ్డి,హేమ సురేష్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్,ఐలయ్య, రామచంద్రం , ఇస్తారి, మల్లేశం, ప్రవీణ్, కర్ణకర్, రమేష్, సుధాకర్, భాను,శేఖర్, ఉప్పలయ్య, గణేష్,నారాయణ, లచ్చయ్య, వెంకటేష్, అనిల్, గణేష్, నర్సింలు,లక్ష్మణ్,కృష్ణ,కనకయ్య,సురేష్,సాయి,తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోట చలం

కోదాడ, మే2( వాయిస్ టుడే ప్రతినిధి.) కోదాడ పట్టణం లోని కోదాడ ప్రభుత్వాసుపత్రి ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోట చలం ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలో జరుగుతున్న వివిధ జాతీయ కార్యక్రమాలపై ఆరోగ్య సిబ్బందితో వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు . అనంతరం వారు మాట్లాడుతూ వైద్య మరియు ఆరోగ్య శాఖ లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ వడదెబ్బ గురించి ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. వడదెబ్బ లక్షణాలు తీసుకోవలసిన జాగ్రతల గురించి వివరించారు. వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రత, వేడిగాలులు కారణంగా వడదెబ్బ (సన్ స్ట్రోక్), డీహైడ్రేషన్ వచ్చే అవకాశం ఉందని , సాధారణంగా వచ్చే వ్యాధులు సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే ప్రాణాంతకమే అని అన్నారు. వడదెబ్బ లక్షణాలు ముఖ్యంగా చెమట పట్టకపోవడం, వణుకు పుట్టడం లాంటివి ఉంటాయని , వేసవికాలంలో నీరు, పళ్ళ రసాలు, కొబ్బరినీళ్ళు, మజ్జిగ ద్రవపదార్థాలుఎక్కువగా తీసుకోవాలి అని కోరారు. లేతవర్ణం, తేలికైన, కాటన్ దుస్తులు ధరించాలని , రోజూ కనీసం 15 గ్లాసుల నీళ్ళు త్రాగాలని పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వటం అవసరమని , శుభ్రంగా రెండు పూట్ల స్నానం చేయాలని భోజనం మితంగా చేయాలని, ఎండవేళ ఇంటి పట్టునే ఉండండని



బయటికి వెళ్ళాల్సి వస్తే గొడుగు, టోపి వంటివి తీసుకొని వెళ్ళాలని , ఇంట్లో కిటికీలు తెరిచి ఉంచాలని, ఫ్యాన్ వేసి చల్లగా ఉంచుకోవాలని సూచించారు. వేసవిలో మండు వేసవిలో, తీవ్ర ఉష్ణోగ్రత సమయంలో ఎక్కువగా తిరగరాదని , సూర్యకిరణాలకు, వేడిగాలికి గురికారాదని , రోడ్ల మీద చల్లని, రంగు పానీయాలు త్రాగరాదని , రోడ్ల మీద అమ్మే కలుషిత ఆహారం తినరాదని మాంసాహారం తగ్గించాలి, మద్యం సేవించరాదని, ఎండ వేళల్లో శరీరంపై భారం పడు శ్రమ గల పనులు చేయరాదని, నలుపు దుస్తులు, మందముగా వున్న దుస్తులు ధరించరాదని కోరారు.ఫిట్స్ లేదా పాక్షికంగా అపస్మారక స్థితి వచ్చినవారికి ప్రథమ చికిత్స వెంటనే చేయాలని, దగ్గర్లోని ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడగల ప్రదేశానికి చేర్చాలని, చల్లని నీటిలో ముంచిన తడిగుడ్డతో శరీరం తుడవాలని, శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చే వరకు చేస్తుండాలని,ఫ్యాను గాలి / చల్లని గాలి తగిలేలా ఉంచాలని , ఉప్పు కలిపిన మజ్జిగ లేదా చిటికెడు ఉప్పు కలిగిన గ్లూగోజు ద్రావణం లేదా ఓరల్ రీ హైడ్రేషన్ ద్రావణము (ఓ.ఆర్.ఎస్.) త్రాగించవచ్చని, వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలో ఉన్న రోగికి నీరు త్రాగించకూడదని తెలిపారు. వీలయినంత త్వరగా దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని అన్నారు. ప్రభుత్వాసుపత్రిలో కాన్పుల సంఖ్య పెంచాలని , సాధారణ కాన్పుల కొరకు ప్రత్యేక శిక్షణ తీసుకున్న సిబ్బంది పూర్తిస్థాయిలో సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బిపి షుగర్ వ్యాధిగ్రస్తుల రికార్డులు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్డేట్ చేయాలని కోరారు . అన్ని జాతీయ కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ నిరంజన్, ప్రోగ్రాం అధికారులు వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ పెండం వెంకటరమణ , జిల్లా ఆసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జయ , సంక్రమిత వ్యాధుల అధికారి డాక్టర్ నజియా , ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దశరథ నాయక్ , డెమో అంజయ్య, కిరణ్, సతీష్ పాల్గొన్నారు.



## మరోసారి మోడీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేయడం, రిజర్వేషన్ రద్దు చేయడం ఖాయం

### టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్

ఎల్ బి నగర్ మే 2(వాయిస్ టుడే) మోడీ చెప్పే గ్యారెంటీ అంటే మరోసారి దేశ ప్రజలను మోసం చేయడమేనని టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో బిజెపి నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి తో పాటు రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి , టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు ముద్దగొని రామ్మోహన్ గౌడ్, కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి, సుజాత నాయక్, గజ్జి భాస్కర్ యాదవ్ లతో కలిసి మధుయాష్కి గౌడ్ గురువారం ఎల్బీనగర్ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మర%అ%సారి కేంద్రంలో మోడీ సర్కార్ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేయడం, రిజర్వేషన్లు ఎత్తివేయడం జరుగుతుందన్న ఆరోపించారు. పదేళ్ల బిజెపి పాలనలో తెలంగాణకు చేసింది ఏమీ లేదన్నారు. మోడీ ఇచ్చిన హామీలన్నింటినీ విస్మరించారని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేదని రూ. 75 లక్షల నల్లధనం తీసుకొస్తానన్న మాట నీటిమూటలయ్యాయి అన్నారు. 57 లక్షల కోట్లు ఉన్న అప్పును 180 లక్షల కోట్లకు తీసుకెళ్లాడని విమర్శించారు. రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రజాపాలనను మెచ్చి ఇతర పార్టీల నుండి భారీగా కాంగ్రెస్ లో చేరుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వచ్చిన 100 రోజులనే మెట్రో విస్తరణ, మూసి సుందరీకరణ నిర్ణయాలు తీసుకొని ముందుకు వెళ్తున్నారన్నారు. రాష్ట్రంలో బిజెపి బీఆర్ఎస్ కలిసి వస్తున్నాయని వాటిని ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. వెంకటేశ్వర్ రెడ్డీ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు మెచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. నాపై కొందరు అనవసర ఆరోపణలు చేస్తున్నారని, డివిజన్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ లో చేరినట్లు పేర్కొన్నారు.



## 10 లక్షల విలువ గల 8 సిగరెట్ బాక్సుల చోరీ...

కామారెడ్డి బ్యూరో మే 2 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లా కేంద్రంలో కామారెడ్డి గంజి మార్కెట్ లో ఉన్న శ్రీ రాఘవేంద్ర ట్రేడర్స్ సిగరెట్ల కంపెనీలో తెల్లవారుజామున సుమారు రెండు గంటల సమయంలో, గుర్తుతెలియని వ్యక్తులు కంపెనీ లోకి చొరబడి 8 కార్టూన్ల సిగరెట్ డబ్బాలను దొంగలించినట్లు కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకార. వీటి విలువ సుమారు 10 లక్షల వరకు ఉంటుందన్నారు. కంపెనీ యజమాని శశిధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, పోలీస్ టీం రెండు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు ప్రారంభించామన్నారు. నిందితులను త్వరలో పట్టుకుంటామని ఆయన తెలిపారు.



## అక్కగా చెబుతున్నా.. సంస్కారవంతంగా మాట్లాడు

### రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి సబిత హితవు

### సీఎం వాడుతున్న భాషపై అభ్యంతరం

ధారూరు, మే 2: 'ఓ అక్కగా చెబుతున్నా. మహిళల గురించి ప్రస్తావించాలనుకుంటే బాధ్యతగా, సంస్కారవంతంగా మాట్లాడాలి' అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితారెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం వికారాబాద్ జిల్లా ధారూరుకు వచ్చిన ఆమె మీడియాతో మాట్లాడారు. గద్వాలలో బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణను తొక్కుకుంటూ పోతామని సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడడం, తన గురించీ ప్రస్తావిస్తూ.. 'మా అక్క పొద్దునో మాట. రాత్రో మాట మాట్లాడుతారు' అని వ్యాఖ్యానించడం సరికాదని అన్నారు. 'ఇంటికి పోయి నా మరదలు గీతను అడుగు. నేను ఎట్ల మాట్లాడుతానో చెబుతుంది' అని రేవంత్‌ను ఉద్దేశించి అన్నారు. మహిళల గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా వ్యాఖ్యలు చేయాలని సూచించారు. చేవెళ్ల లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. ప్రజలు తమ పార్టీ వైపు చూస్తున్నారని, కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు.

## రేవంత్‌ను టచ్ చేస్తే మోదీకి షాకే

### 200 కేసులు పెట్టినా ఆయన భయపడలేదు.. ఇప్పుడూ భయపడరు: పొంగులేటి, తుమ్మల

సీఎం రేవంత్‌రెడ్డిని టచ్ చేస్తే మోదీకి షాక్ తగలడం ఖాయమని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గత ప్రభుత్వంలో రేవంత్‌పై 200కు పైగా కేసులు పెట్టినా ఆయన భయపడలేదన్నారు. ఇప్పుడు ఈ ప్రధాన మంత్రికి భయపడే ప్రశ్నే లేదన్నారు. మోదీ, అమిత్‌షా తాతలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తాకలేరని ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన సభలు, సమావేశాల్లో వారు మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్య చీకటి ఒప్పందం కుదిరిందని, అందుకే నామాను గెలిపిస్తే కేంద్ర మంత్రిని చేయిస్తానంటూ కేసీఆర్ మాట్లాడుతున్నారని పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆ పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా ఒక్క సీటునూ గెలవలేవని జోస్యం చెప్పారు. కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్‌కాలనీలో కాంగ్రెస్ నాయకులతో, ఖమ్మంలో సీపీఐ నాయకులతో నిర్వహించిన సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంతరం పొంగులేటి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్, బీజేపీకి కర్రు కాల్చి వాతపెడితే తోక ముడుచుకున్నాయని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులనే ప్రజలు గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సారి రాహుల్‌గాంధీ ప్రధాని అవుతారని, దేశంలో ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తామని చెప్పారు. ఎర్ర జెండాల స్ఫూర్తితోనే తాను రాజకీయాలు ప్రారంభించానని, ఆ స్ఫూర్తితో పేదవర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నానని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలో సీపీఐ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వామపక్షాలతో తనది సుదీర్ఘ రాజకీయ ప్రయాణమని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎర్రజెండాల రెపరెపల వెనుక ఎంతోమంది ప్రాణత్యాగాలున్నాయన్నారు. ఆస్తులను కూడా అమ్ముకుని కమ్యూనిస్టు పార్టీలకు సేవ చేశారన్నారు. వామపక్షాలతో కలిసి ఉన్నా లేకపోయినా అభివృద్ధిని మాత్రం తాను ఏనాడూ ఆపలేదన్నారు. గోదావరి జలాలతో ఖమ్మం జిల్లా సస్యశ్యామలం కావాలంటే ఖమ్మం, మహబూబాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలపించాలని కోరారు. కాగా, దేశ భవిష్యత్తు కోసం కాంగ్రెసను గెలిపించి, బీజేపీని ఓడించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే మతతత్వం పెరిగిపోతుందని, సామాన్యులు జీవించే పరిస్థితి లేకుండా పోతుందన్నారు. సూర్యాపేట జిల్లా నడిగూడెంలో పార్టీ ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని పార్లమెంట్‌కు పంపిస్తే పేదల సమస్యలపై పోరాడే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలోని ఎత్తిపోతల పథకాలన్నింటికీ త్వరలోనే మరమ్మతులు చేయించి ఆయకట్టు చివరి భూములకు నీరందిస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడిందని, అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీని ప్రజలు బొంద పెట్టారని చెప్పారు.



## మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా ఉండాలి

వాయిస్ టుడే మే 2( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) మర్కుక్ మండలం ఇప్పలగూడెం గ్రామంలో ఉపాధి హామీ పథకం పని వద్ద మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కి మద్దతుగా ఉండాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించిన ఎంపీపీ పాండు గౌడ్, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ భారతదేశంలో గజ్వేల్ కి గుర్తింపు తీసుకువచ్చింది ముమ్మాటికి కేసీఆర్ అని అలాంటి కెసిఆర్ ఈ పార్లమెంట్ ఎన్నికలలో మన మెదక్ అభివృద్ధికై ప్రశ్నించే గొంతుకగా ఉన్నత చదువులు చదివిన వెంకట్ రామ్ రెడ్డి ని ఎన్నికల్లో నిలబెట్టడం జరిగిందని,భారీ మెజారిటీతో గెలిపించుకునే నైతిక బాధ్యత మనందరిపై ఉందని ప్రజలను కోరారు. కెసిఆర్ అన్ని విధాలుగా ఆలోచించి విద్య వ్యవస్థ పై ఎంతో అనుభవం కలిగిన వెంకట్ రామ్ రెడ్డి ని మన పార్లమెంట్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ తరఫున నిలబెట్టారని అంతే నమ్మకంతో ఈ ఎన్నికల్లో మనం వెంకట్ రామ్ రెడ్డి నీ గెలిపించుకోవాలని,తన సొంత నిధులతో 100 కోట్లతో పివిఆర్ ట్రస్ట్ ని ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాలకు, మరియు ఉన్నత చదువులు చదువుకోవాలని పట్టుదల ఉన్నవారికి ఉచిత విద్య,కోచింగ్ సెంటర్లు మరియు ఉచిత వైద్యం అందిస్తానని తెలుపడం అభినందనీయమని అన్నారు. ఇవన్నీ విషయాలు దృష్టిలో పెట్టుకొని ప్రజలందరూ వాస్తవ విషయాలను గ్రహించి వెంకట్ రామ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రజలకు విన్నపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కృష్ణ యాదవ్,వంటిమామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బురి రాందాస్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ చాడ ప్రసన్న సుధాకర్ రెడ్డి,ఉప సర్పంచ్ రాజు, మంద నర్సారెడ్డి, సిద్ధారెడ్డి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాశీలో శ్రీ మహా రుద్ర యాగం నిర్వహించిన మర్కుక్ గ్రామ పురోహితులు

వాయిస్ టుడే మే 2( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రం గ్రామ పురోహితులు బ్రహ్మ శ్రీ అప్పాల మాధవ శర్మ,దేశాయి కార్తిక్ శర్మ శ్రీ మహాలింగార్చన సేవా పరిషత్ ఆధ్వర్యంలో శ్రీ మహా రుద్ర యాగం కాశీలో నిర్వహించారు.లోక కళ్యాణాన్ని కోరుకుంటూ జగత్ కళ్యాణ కారకుడైన శ్రీ అన్నపూర్ణ విశాలాక్షి సమేత కాశీ విశ్వనాథుడి సన్నిధిలో శ్రీశ్రీశ్రీ భావానంద భారతి స్వామి సంపూర్ణ ఆశీస్సులతో శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి అనుగ్రహముతో శ్రీ మహా రుద్ర యాగం కార్యక్రమాన్ని 2వ తేదీ మే గురువారము ప్రారంభించినారు.ఈ కార్యక్రమము 6వ తేదీ మే సోమవారం వరకు ఐదు రోజులు వరకు నిర్వహించబడునని గ్రామ పురోహితులు బ్రహ్మశ్రీ అప్పాల మాధవ శర్మ,దేశాయి కార్తిక్ శర్మ తెలిపినారు.ఇంతటి మహదవకాశాన్ని తమకు ప్రసాదించినందుకు ఆ కాశీ విశ్వేశ్వరుడిని లోకాన్ని చల్లగా చూడమని ప్రార్థించినారు.




## అనుబంధ రాండమజేషన్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో దర్శకంగా పూర్తి చేస్తాం

### జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్

కామారెడ్డి బ్యూరో మే 2 వాయిస్ టుడే: అనుబంధ ర్యాండమైజేషన్ ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ఈవీఎం గోదాములో ఇటీవల హైకోర్టు ఆదేశాల మేరకు రిలీజ్ అయిన 791 ఈవీఎం లతో పాటు రిజర్వు లో ఉన్న 191 కలిపి మొత్తం 990 ఈవీఎం ల అనుబంధ ర్యాండమైజేషన్ ను పూర్తి చేశారు. జహీరాబాద్ పార్లమెంటు స్థానానికి 19 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నందున అదనపు బ్యాలట్ యూనిట్ల అవసరం ఉన్నందున అనుబంధ ర్యాండమైజేషన్ చేశామని కలెక్టర్ చెప్పారు. ఇట్టి ఈవీఎం ల మొదటి దశ పరిశీలన ( ఫస్ట్ లెవెల్ చెకింగ్ ) బుధవారం ఈ.సి.ఐ.ఎల్ ఇంజనీర్లచే పూర్తిచేశామన్నారు. జుక్కల్ కు 319, ఎల్లారెడ్డికి 338, కామారెడ్డి కి 333 ఈవీఎం లను కేటాయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రమోహన్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల పర్యవేక్షకులు ఉమలత తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐలో చేరిన కొత్తగూడెం మున్సిపల్ 25వ వార్డు కౌన్సిలర్

### నారాయణ, కూనంనేని సమక్షంలో 50 కుటుంబాలు సిపిఐలో చేరిక

### కమ్యూనిస్టు పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారు: డాక్టర్ కే నారాయణ



భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : కొత్తగూడెం మున్సిపాలిటీ 25వ వార్డు కౌన్సిలర్ సాహెరాబేగం దంపతులతోపాటు కొత్తగూడెం పట్టణానికి చెందిన నేరెళ్ల రమేష్, మాదాసు మాధవ్, పద్మప్రియ, పైడిపల్లి లక్ష్మి, పాల్వంచకు చెందిన ఎస్ కె గౌస్, ఎస్ ఏ రహమాన్, మహమ్మద్ అహ్మద్ జానీ, ఎస్ కె కరీం, మహమ్మద్ యాకూబ్, ఇట్టి వెంకట్ రావు తదితరులు సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ, కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సమక్షంలో గురువారం సీపీఐలో చేరారు. ఖమ్మంలోని ఎస్ ఆర్ గార్డె న్స్ లో జరిగిన ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని మండలాలు, పట్టణాల సిపిఐ సమితి సభ్యుల సమావేశం సందర్భంగా వారు సిపిఐలో చేరారు. వీరికి నారాయణ, కూనంనేని పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన స్థానిక ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రజా సంఘాల భాధ్యతలు స్వీకరించి ప్రజా సమస్యల పరిస్కారంకోసం పనిచేయాలని, తద్వారా పార్టీని కొత్తగూడెం నియోజకవర్గంలో విస్తరించాలని సూచించారు. కొత్తగూడెం నియోజకవర్గంతోపాటు, రాష్ట్రంలో సిపిఐకి జనాదరణ పెరుగుతోందని ప్రజలకోసం పనిచేసే పార్టీలను ప్రజలు ఎన్నటికీ ఆదరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, భద్రాద్రి, ఖమ్మం జిల్లా కార్యదర్శులు ఎస్ కె సాబీర్ పాషా, పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, చంద్రగిరి శ్రీనివాసరావు, దుర్గరాసి వెంకన్న, సలిగంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.